## ముఖ్యమంత్రిని కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే



16లో...


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 20, డిసెంబర్ 2024 | 16 పేజీలు




# కల్తీల జోరు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:
ప్రభుత్వాలు ఆహార కల్తీలపై ఉక్కు పాదం మోపాలని ఆదేశాలు ఉన్నప్పటికీ భోజనాలు టిఫిన్ సెంటర్లతో పాటు బేకరీలు పాలు అమ్ముకునే వాళ్ళు కూడా కల్తీలు చేయడంతో ప్రజల ప్రాణాలు అనారోగ్యం పాలు అవుతూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం తనిఖీలు చేయకపోవడం తనిఖీలు చేసిన అనామాత్రంగానే ఫైన్ వేసి చూచిచూడునట్లు అధికరులు వివరిస్తున్నారని జిల్లా ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల ,మెట్టుపల్లి ,రాయికల్, ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉండగా రెండు కొత్త మండల కలుపుకొని 20 మండలాలు ఉన్నాయి. జిల్లాలో అనే ఒక ఆహారం పాటు టిఫిన్ సెంటర్లు, బేకరీలు అనేకంగా ఉన్నాయి.

- ప్రతి ఆహారం లోనూ కల్తీ
- రంగులు మారుతున్న ఆహారం
- రసాయన రంగులు.. ప్రమాదకరం
- ఆహారం కల్తీ తో అనారోగ్యం పాలవుతున్న వైనం
- హోటల్స్, ఉడిపి హోటల్స్, బేకరీలలో కల్తీలు, అపరిశుభ్రత
- హోటల్ నిర్వాహకుల ఇష్టారాజ్యం
- కానరాని తనిఖీలు పట్టించుకోని అధికారులు
- అనారోగ్యం పాలవుతున్న ప్రజలు

2 లో..

## వైద్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



2 లో..

### ఆరోగ్య మహిళపై విస్తృతంగా అవగాహన కల్పించాలి కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాతవార్త:
ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద రూ.40 వేల విలువైన 54 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్నామని, మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఈ వైద్య పరీక్షలపై మహిళలకు ఆశావర్కర్లు, ఏఎన్ఎం లు గ్రామ గ్రామానా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కార్ఖానా గడ్డ సమీపంలో ఉన్న మోహతాజ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారి ఇమ్రాన్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.




16లో...

## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలి

- విసిబుల్ పోలీసింగ్ ఉండాలి
- రామగుండం సర్కిల్, రామగుండం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పోలీస్ సిబ్బందికి సూచించారు.

## పకడ్బందీ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ

2 లో..

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పరిశీలన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.



# వైద్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి





**మొదటి పేజి తురువాయి..**

ఈ వైద్య పరీక్షలపై మహిళలకు ఆశావర్కర్లు, ఏఎన్ఎం లు గ్రామ గ్రామానా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కార్ఖానా గడ్డ సమీపంలో ఉన్న మోహతాజ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారి ఇమ్రాన్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు, ఫలితాలు విధిగా నమోదు చేయాలని సూచించారు. గర్భిణులకు ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. రోజువారీగా చేస్తున్న వైద్య పరీక్షలు, క్యాన్సర్ అవగాహన కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబోరేటరీ గదికి వెళ్లి అన్ని పరీక్షలు చేస్తున్నారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హిమోగ్లోబిన్, సీబీపీ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. పరీక్షలు జాగ్రత్తగా చేయాలని, ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. మహిళలు రక్తహీనత లోపం బారిన పడకుండా పోషకాహారం తీసుకునేలా క్షేత్రస్థాయి సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డీఎంహెచ్ఓ వెంకటరమణకు సూచించారు. ఆరోగ్య మహిళ కింద చేసే వైద్య పరీక్షల వివరాల బోర్డును ప్రతి ఆసుపత్రిలో ఏర్పాటు చేయించాలన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి మంగళవారం మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది సేవా భావంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. మహిళలు ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంసీహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ సనా, సూపర్ వైజర్ ఎంకే బేక్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పకడ్బందీ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ





**మొదటి పేజి తురువాయి..**

గురువారం పెద్దపల్లి పట్టణం అమర్ నగర్ చౌరస్తా వద్ద 35వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకొని సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్‌లతో సహకరించాలని సూచించారు. ప్రతి రోజూ నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యూమరేటర్‌లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితిగతి తెలిసేలా ఫొటో యాప్‌లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మఇ ండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# కల్తీల జోరు

**మొదటి పేజి తురువాయి..**

బర్రె పాలు కూడా ఇతర ప్రాంతాలను తెచ్చి చాలా కుటుంబాలకు విక్రయిస్తుంటారు మొన్న నాలుగు రోజుల క్రితం పాలలో కల్తీ కలుపుతూ విక్రయిస్తుండడంతో పలువురు గుర్తించి సంబంధిత అధికారులకు పట్టించగా పాలలో కల్తీ ఏమిటని పలువురు విస్మయం చెందారు సంవత్సరంలో ప్రతినె ల పండుగ, పఎట్టినరోజు, పెళ్లి రోజు, వార్షికోత్సవం, కొత్త సంవత్సరం ఇలా సందర్భంగా ఏదైనా కేకు కట్ చేయడం ఆనవాయితీ. ప్రతి శుభకార్యానికి ఇంటికి స్వీట్లు తీసుకెళ్లడమూ తప్పనిసరి. అందుకే స్వీట్లు, కేకులు వ్యాపారం రోజు రూ. లక్షల్లో జరుగుతోంది. అనేక రకా లరకాల బ్రాండ్ల పేరుతో ఉన్న షాపులు ఏ లాంటి అనుమతులు లేకుండడా ఇతర జిల్లాలకు ఇతర డివిజన్ కేంద్రాలకు మండలాలకు వాహనాలలు ఇతర ప్రాంతాలకు స్వీట్లు, కేకులను ఎగుమతి చేస్తున్నాయి. అయితే ఈ తీపి పదార్థాలు కొనేముందు కొన్ని విషయాలు పరిశీలించా లని ఆహార నిపుణులు చెబుతున్నారు రసాయనరంగు లతో తయారుచేసిన స్వీట్లు, కేకులు ఆరోగ్యానికి హానిక రమని హెచ్చరిస్తున్నారు. డిసెంబర్ నెల ప్రారంభం నుంచి సెమీ క్రిస్మస్ లు జరుగుతూనే ఉంటాయి. దీంతో ప్రతిరోజు కేకు కటింగ్ లు జరుగుతాయి. డిసెంబర్ 25 క్రిస్మస్ రోజున, జనవరి 1 కొత్త సంవత్సరం ప్రారంభం రోజున, సంక్రాంతి రోజున స్వీట్లు, కేకుల అమ్మకాలు ఎక్కువగా ఉంటాయి. ఏడాది మొత్తంలో జరిగే అమ్మకాల్లో వచ్చే లాభాల కంటే కేవలం క్రిస్మస్, జనవరి ఫస్ట్ రోజు నఅమ్మకాల ద్వారా వచ్చే ఆదాయమే అనేక రేట్లు ఎక్కు వలు, బిస్కట్లు, ఉంటుందని వ్యాపారులు చెబుతుంటారు. చాలామంది వ్యాపారులు తమ స్వలాభం కోసం వినియోగదారు లఆరోగ్యం గురించి ఏమాత్రం పట్టించుకోకుండా తయారు చేస్తున్నారు. రసాయన రంగులను వినియోగించి కేకులు, స్వీట్లు దుష్పరిణామాలివి: రసాయన రంగులతో తయారు చేసిన కేకులు స్వీట్లు, తినడం వల్ల రోగాలు వస్తాయి. స్వీట్లు, కేకులు ఆకర్షణీయంగా ఉండేందుకు వ్యాపారులు రంగులు వాడుతున్నారు. ఇలాంటి కేకులు, స్వీట్లు తింటే క్యాన్సర్, ఊపిరితిత్తులు, జీర్ణకోశ సమస్యలు తలెత్తే అవకాశాలు ఎంతగానో ఉన్నాయి. నాలుగు రోజుల క్రితం జగిత్యాల కొత్త బస్టాండులో కల్తీ కేకులు బ్రెడ్ తయారు చేస్తున్నారని సమాచారం మేరకు మున్సిపల్ అధికారులు తనిఖీలు చేసి కల్తీ నిజమే అని తేలడంతో మున్సిపల్ అధికారులు 5000 జరిమానా విధించారు. అంతేకాకుండా అనేక హోటల్స్ లో శుభ్రత పాటించకపోవడం నాణ్యత లోపం ఉన్న ఆహార పదార్థాలు కొనుగోలు చేసి అందులో కల్తీ కలిపి ఆహారం తయారుచేసి విక్రయాలు జరుగుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఓడిపోవుటలో శుభ్రత లేకుండానే టిఫిన్ తయారు చేయగా నెల రోజుల క్రితం రెండు మూడు ఓటల్లలో పురుగులు రావడంతో కస్టమర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి ఫుడ్ సేఫ్టీఅధికారులకు సమాచారం ఇవ్వడంతో ఆయా హోటల్ల పై కేసు నమోదు చేసి జరిమానా విధించిన విషయం తెలిసిందే. జిల్లాలో హోటల్ లో టిఫిన్ సెంటర్లు బేకరీలు పాలు విక్ర హించేవాళ్లు కల్తీలు చేయకుండా సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# అమిత్ షాను కేంద్ర మంత్రిగా భర్తరఫ్ చేయాలని డిమాండ్




**-- వేములవాడ డివిజన్ అంబేద్కర్ ప్రజా సంఘం నాయకుల డిమాండ్**

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:** రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను వేములవాడ డివిజన్ అంబేద్కర్ ప్రజా సంఘ నాయకులు దగ్ధం చేశారు. సోమవారం రాజ్య సభలో రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలవేసి, అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యసభలో అంబేద్కర్ ను స్మరించుకోవడం అమిత్ షాక్ ఇష్టం లేక అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అంబేద్కర్ ను తలుచుకోవడం కంటే దేవుణ్ణి తలుచుకుంటే ఏడు జన్మల స్వర్గ ప్రాప్తి పొందుతారని అనడంలో వారి అహంకార ధోరణికి నిదర్శనం అన్నారు. దేశంలో జీవిస్తున్న ప్రతి ప్రాణికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన అంబేద్కర్ ను సబ్బండ వర్గాల ప్రజలు దేవుడిగా భావిస్తున్నారనే విషయం అమిత్ షాక్ కు తెలవకపోవడం వారి మూర్ఖత్వంగా భావిస్తున్నామన్నారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు పార్లమెంట్ సాక్షిగా ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని వీరు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, మూలే కిషోర్, బత్తుల కమలాకర్, లింగంపల్లి కిరణ్, రాగుల రాంప్రసాద్, నీరేటి ప్రసాద్, అక్కి సునీల్, నీరెటి శ్రీను, పిట్టల సతీష్, గుడిసె అరుణ్, నేదురి రాజు, గొంటి గణేష్, అలువాల అజయ్, దాసరి జగన్, పెగ్గర్ల రాజశేఖర్, అలువాల రాము తదితరులు పాల్గొన్నారు.

# అభిమానం చాటుకున్న మధ్యతరగతి కుటుంబం వికలాంగుడు ఓదెల నరేష్

**బోయినిపల్లి, ప్రభాత వార్త:** గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్ జర్నలిస్టు న్యాయవాది రాజశేఖర్ గౌడ్ పై అన్న మీద గొప్ప ప్రేమాభిమానంతో వారి పేరు మీద అర్చన చేయించి తదనంతరం గొప్ప మనసుతో వేములవాడ రాజన్న ఆలయ ఆవరణలో వృద్ధులకు, వికలాంగులకు మతి స్థిమితం లేని వాళ్ళను నా వంతుగా అరటి పండ్ల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ పంపిణీ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అరటి పండ్ల పంపిణీ చేయడం జరిగిందని, వికలాంగుడు నరేష్ కుటుంబం చాలా మధ్య తరగతి కుటుంబం అయినా జర్నలిస్టు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలు కలిగి ఉండాలని వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.



# దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన అమిత్ షా వ్యాఖ్యలు

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.

కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను దెబ్బ తీశాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చేసిన నిరసనల్లో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు భారత రాజ్యాంగానికి ఘోర అవమానమని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్‌ను బిజెపి ప్రతిసారి హేళన చేస్తోందని అన్నారు. కేంద్ర మం త్రి అమిత్ షాపై చర్యలు



తీసుకునేంత వరకు కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని, వెంటనే కేంద్ర మంత్రిగా అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

# భారతీయ సమాజానికి ఆరాధ్యుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్

- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్
- కెవిపిఎస్ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి దిష్టిబొమ్మ దహనం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



భారతీయ సమాజానికి ఆరాధ్యుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ అన్నారు. పార్లమెంట్‌లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడినన తీరును నిరసిస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు అమిత్ షా దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సకల జనులకు రాజ్యాంగం ద్వారా సర్వ హక్కులను ప్రసాదించి, బాధ్యతలను అప్పజెప్పిన మార్గదర్శి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని, ఒంటి నిండా మనువాద భావజాలాన్ని నింపుకొన్న కేంద్ర మంత్రి అమిత్ సా అంబేద్కర్‌ను అవమానకరంగా మాట్లాడటం దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నత మైనదని, అది జీర్ణించుకోలేకనే మనువాద పాలకులు, కులాధిపత్య, మతాధిపత్య భావ జాలాన్ని విస్తరింపజేయడానికి సమ సమాన త్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్‌ను విస్మరిస్తున్నారని, ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, అమిత్ షా కేంద్ర మంత్రిగా రాజీనామా చేయాలని, లేకపోతే తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మొదుంపల్లి శ్రావణ్, నాయకులు సీపల్లి రవీందర్, కుమ్మరి నవీన్, సీపల్లి దిలీప్, ఇమ్రాన్, సూరజ్, సిద్ధార్థ తదితరులున్నారు.

# గాయత్రిలో సంగీత విభావరి

పెద్దపల్లి, ప్రభాతవార్త.




పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో గురువారం హార్ట్ బీట్ ఫౌండేషన్ ఫర్ ది విజువల్లీ ఇంపైర్డ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సంగీత విభావరి నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని అవయవాలు సరిగా ఉండి కూడా జీవితంలో ఏమీ సాధించలేని వారి కన్నా, చూపు లేకున్న ఆత్మ విశ్వాసంతో తమ కళను సాకారం చేసుకునే దిశగా సాధన చేసి తమ అద్భుతమైన గాత్రంతో పాటలు పాడటం, మిమిక్రీ చేయడం, విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే విషయాలు చెప్పడం నిజంగా అభినందనీయమని అన్నారు. స్వయంగా అంధుడైన నిర్వహకులు కేవలం తన కోసమే ఆలోచించకుండా, ఇతరులపై ఆధారపడకుండా ఎంతో మంది అంధులకు సహాయం చేస్తూ వారి జీవితాలకు వెలుగునిచ్చే దిశగా కృషి చేస్తున్న హార్ట్ బీట్ ఫౌండేషన్ నిర్వహకులను అభినందించారు. సంగీత విభావరిలో గాయనీ గాయకులు పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపల్ విజయ్, రజీయుద్దీన్, ఉపాధ్యాయ బృందం, ఫౌండేషన్ నిర్వహకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైష్ణవి పెళ్ళికి చేయుత

ప్రభాత వార్త ఎలిగేడు:

ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన వైష్ణవి తండ్రి శ్రీనివాస గౌడు అనారోగ్యంతో మృతి చెందాడు నిరుపేద కుటుంబం కావడం తల్లి కూలి పనులు చేస్తూ పిల్లలను పోషించడంతో పెళ్లి ఖర్చులకు ఆర్థిక సహాయం అందించాలని వీడియో ద్వారా విన్నవించడంతో వెంటనే స్పందించిన జి జె సి సుల్తానాబాద్ బాల్య మిత్రుల ట్రస్ట్ 15 వేల ఆర్థిక సహాయంతో పాటు వైష్ణవికి పెళ్లి బట్టలు అందిస్తున్నారు దాతలు ముందుకు వచ్చి వైష్ణవివాహానికి చేయూతనివ్వాలని బాలకిషన్ బుర్ర జగదీశ్వర్ గౌడ్ కట్ల ఆనందం రామస్వామిలు కోరారు బాల్య మిత్రుల ట్రస్ట్ ద్వారా సహాయం అందించాలనుకుంటే ట్రస్ట్ వారిని సంప్రదించాలన్నారు

# నల్ల బ్యాడ్జీలతో గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన

ఓదెల ప్రభాత వార్త:



ఓదెల మండలం జీవో నెంబర్ 51 సవరించి వేతనాలు పెంచాలని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి పంచాయతీ కార్మికులు గురువారం నిరసన తెలిపారు, మండలంలోని కనగర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు కేటగిరీల వారీగా వేతనాలు పెంచి కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలతో పాటు డిసెంబర్ 2728 తేదీలలో రెండు రోజులు టోకెన్ సమ్మెకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాజా, పైడిపల్లి నాగయ్య, సిటికేసి ప్రభాకర్ , చెరుకుతోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# చలో అసెంబ్లీ కి బయలుదేరిన నాయకుల అరెస్ట్

ఓదెల ప్రభాతవార్త:

మాల మహానాడు చలో అసెంబ్లీ ముట్టడి పిలుపుమేరకు ఓదెల మండలంలోని మాల మహానాడు మండల నాయకులను గురువారం ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపుమేరకు చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన నేతలను పొత్కపల్లి పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు అరెస్ట్ అయిన వారిలో మద్దెల నర్సయ్య, మద్దెల శ్రీనివాస్, గొర్రె కరుణాకర్, రాజుల కిషన్, శ్రీనివాస్ ముద్దమల్ల రమేష్, గొర్రె జితేందర్ తదితరులు ఉన్నారు



## నేరాలు-దారుణాలు

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. బంధువుల కథనం ప్రకారం మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన యువకుడు మీస జగదీష్ తన ఇంటి వద్ద ఇంటికి వచ్చే సర్వీస్ వైరు వ్రేలాడి ఉండడంతో దానిని టైట్ చేసి కడదామని సరి చేసే క్రమంలో సర్వీస్ వైరు ను మీదికి లాగే క్రమంలో సర్వీస్ వైరు , జై వైరు ఇంటి ముంగట నుండి వెళ్ళుచున్న మెయిన్ లైన్ కు తగలగా కరెంటు షాక్ కొట్టడంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటానా సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా మార్గమధ్యంలో చనిపోయినట్లు పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని, ప్రభుత్వ ఆసుపత్రిలోని మృతదేహాన్ని పోలీసులు పరిశీలించారు బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# దొంగతనం కేసులో ఇద్దరికి సంవత్సరం జైలు శిక్ష

వేములవాడ, ప్రభాతవార్త:



ద్విచక్ర వాహనం దొంగతనం కేసులో షైక్ మహబూబ్, అనరసి కిష్టయ్య అనే ఇద్దరికి సంవత్సరం జైలు శిక్ష, 2వేల రూపాయల జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి గురువారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ తెలిపారు. వేములవాడ పట్టణానికి చెందిన చిట్టిమల్ల అంజయ్య, జగిత్యాలకు చెందిన ఉబిది గంగస్వామిలకు సంబంధించి ద్విచక్ర వాహనాలను దొంగిలించగా, ఈ కేసులలో షైక్ మహబూబ్, అనరసి కిష్టయ్యలను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగిందని, విచారణ అనంతరం విచారణ అధికారి అంజయ్య కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టుల సాక్షులను ప్రవేశ పెట్టారని తెలిపారు. ప్రాసిక్యూషన్ తరుపున విక్రాంత్ కేసు వాధించగా కేసు పూర్వ పరాలు పరిశీలించిన న్యాయమూర్తి ఇద్దరికీ సంవత్సరం జైలు శిక్ష, 2వేల రూపాయల జరిమానా విధించినట్లు సిఐ వివరించారు.

# డబ్బులు దొంగిలించిన వ్యక్తి రిమాండ్

వేములవాడ, ప్రభాతవార్త:

డబ్బులు దొంగిలించిన సిరిసిల్లకు చెందిన పిసుక వెంకటేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ పట్టణ సిఐ బి.వీరప్రసాద్ తెలిపారు. వేములవాడ పట్టణ పరిధిలోని యూనియన్ బ్యాంక్‌లో శాత్రాజులపల్లికి చెందిన గుడిసె మాణిక్యం 20వేల రూపాయల డబ్బులు డ్రా చేసి లెక్కిస్తుండగా, అక్కడకు వచ్చిన పిసుక వెంకటేష్ అతనికి మాయ మాటలు చెప్పి తాను లెక్కబెడుతానని మాణిక్యం వద్ద నుంచి డబ్బులు తీసుకొని అందులో నుంచి 2వేల రూపాయలు దొంగిలించి పారిపోయాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పిసుక వెంకటేష్‌ను గురువారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో నరేందర్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున జడ్పీ సీఈవో నరేందర్ ఇందిరమ్మ ఇళ్ల సర్వేలను పరిశీలించారు. ఈ ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శుల ను ఆదేశించారు. ఈ సర్వేకు ప్రజలు కూడా తమ ఇండ్ల వద్దకు పంచాయతీ కార్యదర్శులు వివరాల కోసం వచ్చినప్పుడు ప్రజలు తమ వివరాలను అందజేసి సహకరించాలని వారు కోరారు. వారి వెంట ఎంపీడీవో పద్మజ, ఎంపీ ఓ అనిల్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కాజా ముజాబుద్దీన్, ఏపీ ఓ సదానందం, సిబ్బంది తదితరులు ఉన్నారు.




# అమిత్‌షాపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త:



కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని, వెంటనే ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించాలని మాల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కోరుట్ల పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ఘన నివాళులర్పించి, అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అహంకారపూరిత మాటలను పార్లమెంటులో అమిత్ షా మాట్లాడారన్నారు. అంబేద్కర్ అంటూ ఆయన పేరు తీయడం ఓ ఫేషన్ అయిపోయిందని, దేవుని పేరు తెలిస్తే పుణ్యం వస్తుందని అని మనువాదు మాటలు మాట్లాడడం సరికాదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని ఉద్దేశంతో ఉందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే పదవులను అన్ని రాజకీయ పార్టీల నాయకులు అనుభవిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయనను కేంద్ర హోం శాఖ మంత్రి పదవి నుండి తప్పించి దేశ దళిత సామాజిక వర్గానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, రాస భూమయ్య, బద్ది మురళీధర్ ,దుంపల రాజనర్సయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, భూపెల్లి నగేష్ , గురువంతులు నారాయణ ,మాల సంఘ పట్టణ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, సామ ల వేణుగోపాల్, గంగారెడ్డి, రాజశేఖర్, శంకర్ రాజేందర్, మురళి, శేఖర్, సురేష్, లింగం, రామిండ్ల రాంబాబు, మండలంలోని వివిధ గ్రామాల సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

## కుడి,ఎడమ కాలువ నష్టపరిహారం చెల్లించండి

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

కథలాపూర్, ప్రభాతవార్త:

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాజెక్టులకు సాగునీరు అందించాలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. గురువారం అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ప్రాజెక్టులకు ఈ నెల ఆఖరి వరకు సాగునీరు అందించాలని, తద్వారా వేములవాడ నియోజకవర్గంలోని రైతాంగానికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇప్పటికే కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండల వరప్రదాయిని కలికోట సూరమ్మ రిజర్వాయర్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, కుడి ఎడమ కాలువల పనులు ప్రారంభం కావాల్సి ఉందని ఇటీవల జిల్లా కలెక్టర్ భూ సేకరణకు పబ్లిక్ నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపారు. కుడి, ఎడమ కాలువల నష్టపరిహారం చెల్లించి, బొమ్మెన ప్రాజెక్ట్ కు 1 కోటి 60 లక్షల నిధులను విడుదల చేయాల్సిందిగా మంత్రిని కోరారు.. దీనికి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి నష్టపరిహారం, నిధులు విడుదల చేస్తామని పేర్కొన్నారు..

## హలో మాల.. చలో అసెంబ్లీ

**- నాయకుల ముందస్తు అరెస్ట్**

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



హలో మాల... చలో అసెంబ్లీ.. కార్యక్రమానికి వెళ్ళ నున్న మాల సంఘ కోరుట్ల పట్టణ, మండల నాయకులను కోరుట్ల పోలీసులు ముందస్తుగా గురువారం తెల్లవార ుజామున అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి వర్గీకరణను ముందుకు తీసుకు వస్తుందని ఆరోపించారు. పార్లమెంటులో ఆమోదం తెలిపితే వర్గీకరణ జరగదని రాష్ట్రాల తో ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎస్సీ వర్గీకరణ జరగదని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాయని గుర్తు చేశారు. బిజెపి ఓట్ల రాజకీయంతో ఎస్సీల మధ్య చిచ్చు పెడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, దుంపల రాజనర్సయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, భూపెల్లి నగేష్ ,మాల సంఘ పట్టణ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, సామ ల వేణుగోపాల్, గంగారెడ్డి, రాజశేఖర్, శంకర్ రాజేందర్, మురళి, శేఖర్, సురేష్, లింగం తదితరులు ఉన్నారు.

## అమితాషాను పార్లమెంట్ నుండి బర్తరఫ్ చేయాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. పెగడపల్లి మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్ లో కేంద్ర హోం మంత్రి అమితాషా అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అని అనుడు ఫ్యాషన్ అయిపోయింది అన్నిసార్లు భగవంతుణ్ణి ప్రార్థిస్తే ఏడు జన్మల స్వర్గ ప్రాప్తి లభిస్తుంది అనడం భారత రాజ్యాంగం రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానపరిచినట్లేనన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు తడగొండ రాజు,ప్రధానకార్యదర్శి చాట్ల విజయభాస్కర్,అధికార ప్రతినిధి పూసాల తిరుపతి, మాజీ సర్పంచులు గోలి మహేందర్ రెడ్డి,ఇస్లావత్ రవినాయక్, నాయకులు ఆకుల విష్ణు, కదారి తిరుపతి, ఎలాగుండ కృష్ణ హరి, మందపల్లి అంజయ్య, చెట్ల కిషన్, తడగొండ తిరుపతి, అంజి నాయక్, చాట్ల ప్రశాంత్, వడ్లూరి ప్రవీణ్, అరికట్ల సంజీవ్,మద్దెల సుధీర్, ఐల్నేని వంశీ తదితరులు పాల్గొన్నారు

## వరి నాట్లు వేసిన విద్యార్థులు

కథలాపూర్, ప్రభాతవార్త :



మండలంలోని పోతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు పొలంలో వరి నాట్లు వేశారు. 8, 9 తరగతులలో మొక్కల నుంచి వచ్చే ఆహార ఉత్పత్తులు అనే పాఠం పై ఫీల్డ్ ట్రిప్పులో భాగంగా వరి నాట్లు వేసే పద్ధతి తెలుసుకున్నారు. కథలాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చెర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థినులు బాగా చదివి తల్లిదండ్రులు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నం హరి,ఉపాధ్యాయులు రవి, నరేందర్ విద్యార్థినీలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతలో కోరుట్ల కు చేంజ్ మేకర్స్ అవార్డు

- కోరుట్ల మున్సిపాలిటీలకు అరుదైన గౌరవం
- చేంజ్ మేకర్ అవార్డు తీసుకున్న మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల మున్సిపాలిటీకి అరుదైన గౌరవం దక్కింది. కమిషనర్ బట్టు తిరుపతి గారు న్యూ ఢిల్లీలోని కేంద్ర విజ్ఞాన కేంద్రం (సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్‌సీఎస్ఈ), హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వ హించనున్న చేంజ్ మేకర్స్ కాన్క్లేవ్లో పాల్గొనాలని అవార్డు అందుకున్నారు. న్యూ ఢిల్లీలోని హాబిటాట్ సెంటర్లోని సిల్వర్ ఓక్ హాల్లో ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం నిర్వహించనున్నారు. హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ జాయింట్ సెక్రటరీ రూపామిశ్రా, నేషనల్ మిషన్ డైరెక్టర్, ఇతర ఉన్నతాధికారులు, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## షాట్ పుట్ విభాగంలో ప్రతిభ కనబరిచిన జైన గ్రామ యువకుడు

ధర్మపురి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 లో షాట్ పుట్ విభాగంలో ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన ఓ యువకుడు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికయ్యాడు.జైన గ్రామానికి చెందిన సంగెపు మనోజ్ షార్ట్ పుట్ విభాగంలో జిల్లాస్థాయి పోటీలో పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనేందుకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా మనోజును స్థానికంగా పలువురు అభినందించారు.

## ఫిజికల్ సైన్స్ ఫోరం మండల అధ్యక్షులుగా జవ్వాజి అశోక్

భీమారం, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని పలు గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాబోధన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల ఫోరం అధ్యక్షులుగా జవ్వాజి అశోక్, ఉపాధ్యక్షులుగా ఉదయశ్రీ, ప్రధాన కార్యదర్శిగా రత్నాకర్, కార్యదర్శిగా సురేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన ఫిజికల్ సైన్స్ కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు మచ్చ రాజశేఖర్, పలు గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

మేడిపల్లి, ప్రభాతవార్త:



పార్లమెంటులో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మేడిపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, అమిత్ షా దిష్టి బొమ్మ దహనం చేశారు. మండల మాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమీత్ షాపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఅంబేద్కర్ సంఘాల జిల్లా నాయకులు నెల్లుట్ల ప్రభాకర్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు ఊరుమడ్ల లక్ష్మణ్, మాల మహానాడు మేడిపల్లి మండల అధ్యక్షుడు కొండ్ర గంగాధర్, ప్రధాన కార్యదర్శి దామెరా సాలెమన్, మెదరి లాజర్, శ్యామ్, శ్యాముల్, కంచి శంకర్, ముక్కెర గంగాధర్, రమేష్, గంగారాం, రవితేజ, వంశీ మెట్టు ప్రకాష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## 168వ బూత్ అధ్యక్షునిగా నవీన్

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని 25 వార్డులోని 168 వ బూత్ అధ్యక్షునిగా మర్రిపెల్లి నవీన్ ని నియమించినట్లు జగిత్యాల జిల్లా ప్రధానకార్యదర్శి, కోరుట్ల ఇంచార్జ్ డా.యాదగిరిబాబు తెలిపారు. నూతనంగా ఎన్నికైన నవీన్ మాట్లాడుతూ బూత్ తో పాటు కోరుట్లలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ బిజెపి అధ్యక్షుడు బింగి వెంకటేష్, కౌన్సిలర్ మాడవేనినరేష్, సోరుపాక రమేష్, బీజేవైఎం అధ్యక్షుడు కలాలసాయిచంద్, ఎర్రా రాజేందర్, చెట్పల్లి సాగర్, రాచకొండ రంజిత్, రాచకొండ మహేష్ , మారుపాక గంగాధర్, చిరిమల్ల అరుణ్,సూతరి కిషోర్, ఎడమనపల్లి సాయి,హరీష్, సుతరి తరుణ్, మామిడిపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల సదస్సును విజయవంతం చేయండి

**జగిత్యాల ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్**

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త :

ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం మెయిన్ హాల్లో జరగబోయే తెలంగాణ ఉద్యమ కళాకారుల సదస్సుకు మన జగిత్యాల ప్రాంతంలో ఉన్నటువంటి గ్రామీణ కళాకారులు ఉద్యమ కళాకారులు హాజరై తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యత చాటాలని కోరడం జరిగింది గత ప్రభుత్వాలు తెలంగాణ సాధించడంలో ముందు వరుసలో ఉన్నటువంటి గ్రామీణ ప్రాంత కళాకారులను చిన్నచూపు చూడడం వల్ల వారు సరైనటువంటి ఆదరణకు నోచుకోలేదు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు గ్రామీణ ప్రాంత కళాకారులకు సరైనటువంటి న్యాయం జరుగుతుందని సంపూర్ణమైన విశ్వాసం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సదస్సు విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల గ్రామీణ కళాకారుల ఐక్యత చాటాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నచుపల్లి రెడ్డి జగిత్యాల జిల్లా ఉద్యమ కారులు ఉపాధ్యక్షులు రాగుల రాజు,తన్నీరు సత్యం రావు జనగాం రాజి రెడ్డి కొండ్రా ప్రేమ్ కుమార్ అరుముల్లా ఉమేందర్ ,భారతపు లింగారెడ్డి గాజుల శ్రీనివాస్ ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షులు బొక్క గంగాధర్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్ కండల్లే అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఫిలిం ఛాంబర్ అసోసియేషన్ చైర్మన్ దిల్ రాజాను కలిసిన పుల్లయ్య

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాదులో సినిమా ఇండస్ట్రీకి దిక్సూచి అయిన ఫిలిం చాంబర్ అసోసియేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన దిల్ రాజా ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల వాసి పుల్లయ్య

# బిజెపి బూత్ ఇంచార్జ్ లకు సన్మానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



బిజెపి సంస్థాగత పర్వం (2024) కార్యక్రమంలో భాగంగా జగిత్యాల నియోజకవర్గం జగిత్యాల పట్టణంలో బూత్ అధ్యక్షులుగా ఎన్నికైన దూరిశెట్టి మమత (191), మేడిపల్లి పుష్ప రెడ్డి (142) అధ్యక్షులు బూత్ ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన వారికి బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ ధర్మారావు తో పాటు జగిత్యాల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, నియోజకవర్గం ఇంచార్జ్ బోగ శ్రావణి అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు రాగిళ్ల సత్యనారాయణ, యాదగిరి బాబు, పట్టణ ఉపాధ్యక్షులు గదాసు రాజేందర్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు మామిడాల రాజుగోపాల్, కాశెట్టి తిరుపతి, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబానికీ అర్థిక సహాయం

ప్రభాతవార్త, బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ గ్రామానికి చెందిన బత్తిని పుష్ప (గుండా బుజ్జక్క )ఇటీవల మరణించగా వారి అర్థిక పరిస్థితి 7అంతంత మాత్రమె ఉండటం తో వారి కుటుంబానికి అండగా నిలబడటం కోసం బీర్పూర్ గౌడసంఘం తరుపున 5000/రూపాయలు ఆర్థిక సహాయం గౌడసంగం మిత్రుల చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడసంఘం యూత్ అధ్యక్షులు భైరవేణి సత్యనారాయణ గౌడ్ పులి సతీష్ గౌడ్ గుండా మల్లేష్ గౌడ్ వెంకట్ రమణ గౌడ్ గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా తాటిపాముల వినోద్ కుమార్‌నియామకం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జగిత్యాల వాసులు తాటిపాముల వినోద్ కుమార్.నియామకం పలువురు హర్షం వ్యక్తం చేశారు. వినోద్ కుమార్ రాష్ట్ర కార్యదర్శిగా హరిహర కళాభవన్ హైదరాబాద్ యందు ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ పద్మశాలి సమాజానికి చేస్తున్న కృషి కి గాను నియామకం చేశారు. నియామకానికి సహకరించిన టిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వల్లకటి రాజకుమార్ కి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ కు సలహాదారులు బోగ వెంకటేశ్వర్లు గార్లకు ధన్యవాదాలు తెలిపారు. వీరి నియమాకాన్ని జగిత్యాల ప్రాంత పద్మశాలి బాంధవులు హర్షం వ్యక్తం చేశారు.

# మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌కు జిజిహెచ్ సూపరిండెంట్ రాములు సరెండర్

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరడెంట్ రాములును గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కు సరండర్ చేశారు. రాములు ను సరెండర్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# అంబేద్కర్ ను అవమానించడమంటే మాతృ దేశాన్ని అవమానించినట్లే

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత విశ్వరత్న బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ గారిని రాజ్యసభలో జరిగిన రాజ్యాంగ వజ్రోత్సవాల చర్చల్లో ప్రతిపక్షాలపై వున్న ఈర్ష్య ను అంబేద్కర్ పై చూపడం కేంద్ర హోంశాఖ మంత్రి గా అమిత్ షా కు తగదని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పేర్కొన్నారు.గురువారం కోరుట్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీపై వున్న అక్కసుతో అంబేద్కర్ గారిని అవమానించారని దేశమంతా అంబేద్కర్ యిజం అవసరమని దేశం కోసం ఆయన చేసిన త్యాగాలకు ఎవరు సరిపోరన్నారు. హిందువులు గా తమ దైవాన్ని కొలవడంలో ప్రతి హిందువు బాధ్యత గా వున్నారని స్వర్గం నరకం దేవుడి నిర్ణయం అని మీరు ప్రత్యేకించి అంబేద్కర్ నామస్మరణ పై మాట్లాడం సబాబుగా లేదనన్నారు. మరోసారి అలాంటి విమర్శలు చేస్తే దేశం క్షమించబోదని పేట భాస్కర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో నాయకులు శనిగారపు రాజేష్, బద్ది ఆనంద్ లున్నారు.

# గురుకుల విద్యార్థిని పరామర్శించిన జువ్వాడి కృష్టారావు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

మెట్పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాముకాటుకు గురైన విద్యార్థిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. కోరుట్ల లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని కృష్ణారావు పరామర్శించి తగిన వైద్యం అందించాల్సిందిగా వైద్యులను కోరారు. విద్యార్థులు అధైర్య పడాల్సిన అవసరం లేదని, రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణాల అధ్యక్షులు జెట్టి లింగం, తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, అల్లూరి మహేందర్ రెడ్డి, కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్ నాగభూషణం, లింబాద్రి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు






# బలగం ఫేం పస్తం మొగిలయ్య మృతి తీరనిలోటు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ జానపద కళాకారుడు, బలగం చిత్రం ఫేం, తంబురా వాయిద్య కారుడు, గాయకుడు మొగిలయ్య అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందడం బాధాకరం ఆయన మృతి జానపద కళా రంగానికి తీరనిలోటు అని, ఆయన కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నాడు. ఏర్పాటు చేసిన సంతాప సమావేశంలో ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కవులు కళా కారులు అయిత అనిత, లక్కారాజు శ్రీ లక్ష్మీ, ఓదెల గంగాధర్, గాయకులు మల్లిక్ తేజ, మహిపాల్, అభి, డాక్టర్ శ్యామ్ సుందర్ ఉన్నారు.

# కానిస్టేబుల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లా ఆర్మ్డ్ రిజర్వుడు విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తుడి మల్లేశం ఆగస్టు 18 న జరిగిన తెలంగాణ పోలీస్ కోకో సెలక్షన్ విభాగంలో జగిత్యాల జిల్లా పోలీసు శాఖ తరఫున పాల్గొని పంజాబ్ రాష్ట్రంలో జరిగే ఆలిండియా కోకో పోలీస్ క్రీడలకు ఎంపిక కావడం జరిగింది.తెలంగాణ పోలీస్ శాఖ నుండి కోకో విభాగంలో ఆల్ ఇండియా పోలీస్ క్రీడలకు ఎంపికైనందుకు మల్లేశం ను ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

**- జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రవికుమార్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



క్రీడల్లో గెలుపోటములు సహజం అని జిల్లా క్రీడల అబి.వృద్ధి అధికారి రవికుమార్ అన్నారు.సిఎంకప్ నాలుగవ రోజు అథ్లెటిక్స్ పోటీలు. జగిత్యాలలోని వివేకానంద మినీ స్టేడియం లో పురుషులకు,మహిళలకు, బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. అథ్లెటిక్స్ పోటీల్లో రన్నింగ్,ట్రోస్,జంప్స్,త్రోస్, అథ్లెటిక్స్ తో పాటు కిక్.బాక్సింగ్,యోగ, నిర్వహించి విజేతలకు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రవికుమార్ ,జిల్లా పైట అధ్యక్షులు విశ్వప్రసాద్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ జిల్లా సెక్రటరీ ముత్తయ్య, పిడి లు అంజయ్య ,కృష్ణ ప్రసాద్, అజయ్, సీనియర్ క్రీడాకారుడు సుధాకర్ లు పాల్గొన్నారు.

# మెడికల్ ఆఫీసర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

జగిత్యాల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏ.ఆర్.టి సెంటర్ ఈ క్రింది కాంట్రాక్టు ఉద్యోగ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ గురువారం ఒక ప్రకనలో తెలిపారు. అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలకు సంబంధిత కార్యాలయం లో సంప్రదించగలరు అని తెలిపారు

# కేంద్ర మంత్రి అమీషా వాక్యాలకు నల్ల బ్యాడ్జీలతో నిరసన

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త .:



భారత్ ముక్తి మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం. మెట్పల్లి అంబేద్కర్ పార్కులో కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల అవమానించే రకంగా నిన్నటి రాజ్యసభలో మాట్లాడడం జరిగింది ఆయన ఏమంటాడంటే అంబేద్కర్ అంబేద్కర్ అని స్మరించుకునే బదులు ఏ భగవంతుని స్మరించు కున్నట్లయితే ఏడు జన్మలకు సరిపడా పుణ్యం వస్తుందని అంటాడు ఈ దేశంలోని బహుజనులకు జీవించేటి హక్కు సామాజిక ఆర్థికపరమైనటువంటి హక్కులను కల్పించి నటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ కూడా మాకు దైవంతో సమానం కాబట్టి ఆయనను అవమానించడం అంటే యావత్ దేశంలోని బహుజనులను అవమానించినట్టే ఒక ఉన్నతమైనటువంటి పార్లమెంట్ వ్యవస్థను రాజ్యాంగాన్ని కూడా అవమానించినట్టే కాబట్టి తక్షణమే క్షమాపణలు చెబుతూ మంత్రి పదవికి రాజీనామా చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం ప్రతిపక్షాలను అంబేద్కర్ను ఎప్పుడు అవమా నించిన వారే అంటూ చెప్పడమే గాని ఇప్పుడు అధికార పక్షంలో ఉండి మీరు కూడా అలాగే ఆయన పట్ల వివక్షతను చూపుతున్నారు రాజ్యాం గం పట్ల నిబద్ధత లేకపోగా మనువాదాన్ని బలపరిచే విధంగా మాట్లాడడం జరుగుతుంది కాబట్టి ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృత్తం అయితే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపట్టడానికి మేము సిద్ధంగా ఉన్నామంటూ తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దయ్య రాజారాం గారు బీఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మణ్ గారు గురుకులాల రాష్ట్ర కమిటీ మెంబర్ గోరుమంతుల సురేందర్, బుద్ధిష్ట్ ఇంటర్నేషనల్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షులు మరియు సోమడి శ్యాం ప్రసాద్ గారు నీరటి రాజేందర్ మద్దెల లక్ష్పతి మేకల ఉపేంద్ర ఆసతి శివకుమార్ అంబటి రాజేందర్ బత్తుల వెంకటేష్ కారం భూమేష్ దూరం దిలీప్ సజ్జన పవన్ ఈ కార్యక్రమము లో పాల్గొన్నారు..

# ప్రతి విద్యార్థి ఆరోగ్యానికి ప్రాధాన్యం

**-విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దు..**

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

మెట్పల్లి, ప్రభాతవార్త:

గురుకుల పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తూ..అధిక నిధులు మంజూరు చేసి, వసతి గృహాల్లో వసతులు మెరుగుపరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.మెట్పల్లి మండలం లోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో బుధవారం, గురువారం వరుసగా ఇద్దరు విద్యార్థులు అఖిల్, యశ్విత్ విష కీటకం కాటు వల్ల అస్వస్థతకు గురవడంతో ..గురుకుల పాటశాలను కలెక్టర్ గురువారం సందర్శిం చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాటశాల ఆవరణ, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని,పాములు ఉంటే ఎక్స్పర్ట్స్ తో పట్టిం చండని, చెట్ల పొదలు ఎప్పటికప్పుడు తొలగిస్తూ,విద్యార్థులకు ఎలాంటి అపాయం రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పాముకాటు నివారణ చర్యలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని,పాముల నుంచి విద్యార్థులకు అపాయం కలుగకుండా చూడాలని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.గురుకుల పాఠశాలల్లో చదువుతోపాటు ప్రతి విద్యార్థి ఆరోగ్య సంరక్షణే ప్రధాన ధ్యేయమని, విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. గురుకుల పాఠశాల ఆవరణతో పాటు పరిసర ప్రాంతాలు పాములు, ఇతర విష పురుగులు రాకుండా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల చుట్టూ, పరిసర ప్రాంతాలను కలెక్టర్ తిరిగి పరిశీలించారు. పొదలు చెట్లు పెరిగిపోకుండా ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఈ విషయంలో అధికారులు బాధ్యత యుతంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలోని హాస్టల్ గదులు, బెడ్స్ ను పర్యవేక్షించారు. పాఠశాల ఆవరణలో ఉన్న పెద్ద చెట్ల పై ఒకవేళ పాములు ఉంటే పాములు పట్టే వారితో వాటిని పట్టించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అపాయం కలుగకుండా పకడ్బందీ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అత్యుత్తమంగా వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం సురక్షిత ప్రాంతంగా ఉండేలా తీర్చిదిద్దాలని, ఏలాంటి విష సర్పాలు క్రిమి కీటకాలు రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పర్యవేక్షిస్తుండాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల సంరక్షణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు.



పాఠశాలలో కిటికీలకు నెట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. ఇలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం వల్ల పాఠశాల ఆవరణ, హాస్టల్ ఆవరణలోకి విష సర్పాలు, పాములు రాకుండా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యమిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఆరోగ్య సంరక్షణతో పాటు విద్య పట్ల అత్యధికంగా శ్రద్ధ తీసుకుంటుందని చెప్పారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ మాదవిలత, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో మహేశ్వర్ రెడ్డి, మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి, ఆర్ ఐ ఉమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అధికారులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ స్థాయిలో గెలిచిన యూత్ కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రసాద్, పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ అనిల్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొడి మ్యాల దీపక్ రాజ్, మండల అధ్యక్షుడు నల్లూరి సాగర్, ఉపాధ్యక్షులు అబ్బ రాహుల్, కోటగిరి సిద్ధార్థ, మండల జనరల్ సెక్రటరీ భీంకర్ అఖిల్, కాంగ్రెస్ నాయకులు ముక్కెర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నారు మడిని పరిశీలించిన వ్యవసాయ అధికారి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో వరి నారి మడులను ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్ గురువారం పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రస్తుతం 8500 ఎకరాల్లో పంట వేసేందుకు నారు పోసుకుని కొందరు రైతులు నాటు వేసేం దుకు పొలంనీ సిద్ధం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం చలి తీవ్రత అధికంగా ఉండి అల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న తరుణంలో నారు సరిగ్గా ఎదగకపోవడం జరుగుతుందన్నారు. చలి ప్రభావం నుంచి వరినారు కాపాడుకోడానికి సాయంత్రం వేళలో నీరు తీసేసి ఉదయం వేళలో మరల నీరు అందించినచో చలి ప్రభావం నుంచి కాపాడుకోవచ్చు అని వివరించారు. అలాగే ఎదుగుదల కోసం 2 గుంటల నారుమడికి 2కేజీ యూరియా వేసుకుని, అలాగే చలి కారణంగా జింక్ లోపం వల్ల ఆకులపైన తుప్పు పట్టిన మచ్చలు కన్పిస్తే చిలెటెడ్ జింక్ సల్ఫేట్ 2గ్ర/లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.

# నేడు మెట్పల్లి డిపోలో డైయల్ యువర్ డి.ఎం

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త :

మెట్ పల్లి పరిసర ప్రాంత ప్రయాణీకులకు శుభవార్త శుక్రవారం రోజున సాయంత్రం 4.00 గంటల నుండి 5.00 గంటల వరకు డైల్ యువర్ డి. ఎం. ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వయించబడును . కావున మెట్ పల్లి డిపో పరిదిలో గల ప్రయాణికులందరూ ఈ సదవకాశన్ని వినియోగించుకొని డిపో మేనేజర్ తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొని మీ యెక్క సమస్యలను తెలుపగలరు మరియు డిపో అభివృద్ధి కి మీ సలహాలు, సూచనలు అందిం చవలసిందిగా డిపో మేనేజర్ దేవరాజు విజ్ఞప్తి చేసారు మీరు సంప్రదిం చాల్సిన ఫోన్ నెంబర్ 9959225927 దేవరాజు తెలిపారు




# రోడ్డెక్కిన గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెటుపల్లి మండలం లోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో గురువారం ఉదయం మరో 8 వ తరగతి విద్యార్థి యస్వీథ్ అస్వస్థతకు గురికా వడంతో..తమ పిల్లలకు భద్రత కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ.. పెద్దాపూర్ గురుకుల పాఠశాలను మరోచోటికి తరలించాలని డిమాండ్ చేస్తూ..రోడ్డు పై బైటాయించారు.జిల్లా కలెక్టర్ వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వాలని సుమారు 6 గంటల పాటు ధర్నా చేశారు. ధర్నాతో ట్రాఫిక్ కు తీవ్ర అంతర్నాయ కలగడంతో.. ట్రాఫిక్ ను మరో వైపు నుంచి మళ్లించారు. చివరకు అదనపు కలెక్టర్ బి. ఎస్ లత విద్యార్థుల తల్లిదండ్రుల ధర్నా వద్దకు సాయంత్రం చేరుకుని.. మీ డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంతో ధర్నా విరమించారు.

# పెద్దాపూర్ గురుకుల ప్రిన్సిపాల్ సస్పెండ్

**-ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త :

మండలం లోని పెద్దాపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాధవిలత ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన ఉన్నతాధికారులకు సకాలంలో సమాచారం ఇవ్వకపోవడం,పాటశాల పరిసరాల పరిశుభ్రత పట్ల, విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు గాను సస్పెండ్ చెసినట్లు అట్టి ఉత్తర్వుల్లో కలెక్టర్ వెల్లడించారు.

# విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి నింపిన పోలీస్ అధికారి

మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం లోని వేంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వర్గీయ పబ్బ నారాయణ గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడైన మెటుపల్లి ఎస్ ఐ కిరణ్ కుమార్ రూ 10 వేల విలువ కలిగిన క్రీడా వస్తువులు గురువారం విరాళంగా ఇవ్వడం జరిగింది.ఇలాంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కిరణ్ కుమార్ కు గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కార్తీక్

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న కొమురే కార్తీక్, జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ డిస్టిక్ లెవెల్ డిస్కస్ త్రో జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం సాదించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ,జరిగిందని,ఇట్టి ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అభినందనలు తెలయ జేస్తూ,సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పిడి కృష్ణవేణి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ హాఫీజ ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, జగిత్యాల జిల్లా వాలీబాల్ ప్రధాన కార్యదర్శి మారేపల్లి కృష్ణారెడ్డి,పాల్గొన్నారు, అలాగే గ్రామానికి చెందిన సీనియర్ క్రీడాకారులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.



## కార్మికుల కూలి ప్రభుత్వం నిర్ణయించాలి

**- పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముషం రమేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :




పవర్ లూమ్ కార్మికుల కూలి ప్రభుత్వం నిర్ణయించాలని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముషం రమేష్ డిమాండ్ చేశారు. వై పని వార్పిన్ పవర్ లూమ్ కార్మికుల కూలి పెంచాలని ఒక్కరోజు మెరుపు సమ్మెను కార్మికులు నిర్వహించారు. గురువారం చేనేత జోలి శాఖ కార్యాలయం ఎదుట మెరుపు సమ్మె ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం యజమానులతో చర్చలు జరపడం జరుగుతుందన్నారు. కార్మికులతో సమస్యలు పరిష్కారం కోసం చర్చలు జరపలేదని అన్నారు. ప్రభుత్వ సంబంధించిన వస్త్ర ఉత్పత్తికి ప్రభుత్వం కూలి నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. కూలి నిర్ణయించే వరకు ప్రభుత్వ ఆర్డర్ ను ఒక్కరోజు సమ్మె కాకుండా నిరవధిక సమ్మె నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకుడు కోడం రమణ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు త్వరలో ప్రభుత్వం శుభవార్త చెబుతుంది

**-సంఘీభావం తెలిపిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :




సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అన్నారు . గురువారం సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట 10వ రోజుకు చేరుకున్న సమ్మెకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రేవంత్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఎవరు ఆందోళన పడొద్దని అన్నారు .ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టు కుంటుందని , ఉద్యోగులందరికి న్యాయం జరిగే విధంగావారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఏ ఒక్కరు అధైర్య పడద్దని త్వరలోనే ప్రభుత్వ మీకు శుభవార్త చెబుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పంచాయతీ ఎదుట పారిశుద్ధ్య కార్మికుల నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కార్మికులకు ఇవ్వాల్సి న దుస్తులు ఇతరత సరుకులు ఇవ్వకపోవడానికి నిరసిస్తూ పారిశుద్ధ్య కార్మికులు గురువారము గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. దసరా లేక15 ఆగస్టు కు ఇవ్వాల్సి న దుస్తులు ఇతరత సామాగ్రి నేటి వరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల పట్ల అధికారులు చిన్నచూపు చూస్తున్నారని వాపోయారు. తక్షణం పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాల్సి న దుస్తులు ఇతరతా వస్తువులు అందించాలని డిమాండ్ చేశారు. నిరసనలో పలువురు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.పంచాయతీ నిధుల డ్రా పై కలెక్టర్ కు ఫిర్యాదుదుస్తుల కొనుగోలుకై గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ లోని జీరో పద్దు కింద ఆగస్టు నెలలో రూ.1.93 వేలు డ్రా చేయడంపై అంబేద్కర్ సంఘ నాయకులు మంగలి చంద్రమోళి గురువారము జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. పారిశుద్ధ్య కార్మికుల బట్టల కొనుగోలుకై మండల ప్రత్యేక అధికారి మరియు కార్యదర్శి కలిసి నిధులు డ్రా చేసినట్లు ఫిర్యాదులు వివరించారు. దుస్తులు సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలో కొనుగోలు చేసి కార్యాలయంలో నిలువచేసినట్లు తెలిపారు. మిగతా సగం దుస్తులు దుబ్బాక షాప్ లోనే ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారి మరియు పంచాయతీ కార్యదర్శి స్థానికంగా అందుబాటులో ఉండక విధుల పట్ల నిర్లక్షయంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుని పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు చేసిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా దివంగత మాజీ మంత్రి పాటి రాజంకు నివాళి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ మంత్రి దివంగత పాటీ రాజంకు గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. పాటి రాజం 31 వ వర్ధంతి పురస్కరించుకొని గంభీరావుపేట మండల కేంద్రంలోని పాటి రాజం విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, దళిత సంఘ నాయకులు మల్యాల రాజ్వీర్, ఎగదండి స్వామి, దోశల శంకర్, బండ రమేష్, మాజీ సర్పంచ్ అక్క పల్లి బాలయ్య, రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి నాయకులు బాలకృష్ణ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**-గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్టియన్ సోదరులకు రైస్ బ్యాగులు,బట్టలు పంపిణీ**

తంగళ్ళపల్లి,డిసెంబర్ 19,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకలలో భాగంగా గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్టియన్ సోదరులకు 25 కేజీ ల రైస్ బ్యాగులు,బట్టలు అందజేయగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డిల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరులకు ముందస్తుగా క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.క్రిస్టియన్ సోదరులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ స్వరూప తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్ నేరల్ల నరసింగం గౌడ్,డైరెక్టర్లు ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి,శైలజ,నాయకులు మోర లక్ష్మీరాజం, పాస్టర్ జేమ్స్ రెడ్డి,క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్

చందుర్తి డిసెంబర్ 19 ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న మాల మహానాడు నాయకులను చందుర్తి పోలీ సులు గురువారం ముంద స్తుగా అరెస్టు చేశారు,మాలమహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల కమ లాకర్ చందుర్తి మండల ఉపాధ్యక్షులు ఏసుకుమార్ స్వామిని ముందస్తుగా అరెస్టు చేసి సొంత పూచికత్తుపై వదిలిపెట్టారు, ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ మాల కులానికి సంబంధించిన హక్కులను, రిజర్వేషన్ లను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. హక్కులను సాధించేంతవరకు పోరాటం కొనసాగుతుందన్నారు.

## జగిత్యాల సబ్ జైలులో గుండెపోటుతో రిమాండ్ ఖైదీ మృతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మల్లేశం గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి మల్యాల మం. రామన్నపేట గ్రామానికి చెందిన క్యాతం మల్లేశం ఓ కేసులో జగిత్యాల సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. గురువారం తెల్లవారుజామున గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే జైలు సిబ్బంది హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మల్లేశం మృతి చెందాడు. గతంలో మల్లేశంకు ఓపెన్ హార్ట్ సర్జరీ అయిందని బంధువులు తెలిపారు...




## కళ్లకు గంతలు కట్టుకొని దళిత నాయకుల నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన కించపరిచే వ్యాఖ్యలకు నిరసిస్తూ దళిత సంఘాల నాయకులు గురువారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి అమిషా అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ కళ్లకు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన వ్యక్తం చేశారు. అత్యున్నత దేశ పార్లమెంటులో కేంద్ర హోం శాఖ మంత్రిగా ఉన్న అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం విచారకరమన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి అమిత్ షా వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని జిల్లా మాల మహానాడు అధికార ప్రతినిధి మల్యాల రాజ్వీర్ అన్నారు. నిండు పార్లమెంటు సభలో అంబేద్కర్ ను నాలుగు సార్లు వ్యంగంగా మాట్లాడడం అమిత్ షా అవివేకానికి నిదర్శనం అన్నారు. ప్రజలందరి మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడిన అమిత్ షా పై ప్రధాని మోడీకి ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, రాజ్యాంగం పై విమర్శలు చేసినందుకు దేశద్రోహం కేసు నమోదు చేసి అమిత్ షాను క్యాబినెట్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం అమీషాపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేందర్. బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి, బండ రమేష్, దోసల శంకర్, బాలయ్య, బండ నవీన్, పిట్ల రఘు, టేకుమల నరేష్, తోలేటి సుదర్శన్, ఎగదండి రవి, బంటు నరసయ్య లతోపాటు పలువు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాప్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

తంగళ్ళపల్లి,డిసెంబర్ 19,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలంలోని పలు ఫెర్టిలైజర్ విక్రయ కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా యాసంగి పంట కాలానికి సరిపడినంత నత్రజని,భాస్వరం, పొటాషియం సంబంధిత ఎరువులు షాపులలో అందుబాటులో ఉంచాలని షాప్ నిర్వాహకులకు జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయం అధికారిని ఆఫ్జల్ బేగం, తంగళ్ళపల్లి మండల వ్యవసాయ అధికారి సంజీవ్,వ్యవసాయం విస్తరణ అధికారులు కరుణాకర్ సంతోష్,గౌతమి పాల్గొన్నారు..

## కలెక్టరేట్ ముందు ఏఎన్ఎంలు దీక్ష

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాత పరీక్షా లేకుండానే ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయాలని డిమాండు చేస్తూ జగిత్యాలలో ఒప్పంద ఏఎన్ఎంలు 48 గంటల దీక్ష చేప ట్టారు..కలెక్టరెట్ వద్ద బైఠాయించి రాత్రి కూడా ఆందోళన నిర్వహిస్తు న్నారు., రాత్రి చలిలోనూ కొనసాగుతున్న ఏ ఎన్ ఎం ల ఆందోళన..తమకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామిని వెంటనే అమలు చేయాలని ఏఎన్ఎంల డిమాండ్

# జిల్లా రవాణా కార్యాలయంలో అంతా మాయ

**ప్రతిదానికో రేటు**

**నేరుగా వెళితే పనులు కానివైనం**

**అధికారులకు బ్రోకర్లకు మధ్యవర్తిత్వం వహిస్తున్న చరవాణి**

**అవినీతిమయమైననా డిటిఓ ఆఫీస్**






**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ గ్రామం తాటిపల్లిలో గల జిల్లా రవాణాఅధికారి కార్యాలయంలో అవినీతిమయమైంది అక్కడ ఏ పని జరగాలన్న మధ్యవర్తి ఉండాల్సిందే నేరుగా వెళితే పనీ జరగదు వాహన రిజ స్ట్రేషన్ కోసం లైసెన్స్ రెన్యువల్స్ కు వెళ్లిన మొదటగా సిబ్బంది అడిగే ప్రశ్న ఎవరి తరుపున వచ్చారు మధ్యవర్తి ద్వారా వెళ్తే ఫైల్ ఎలా ఉన్నా పని జరుగుతుంది లేదంటే ఏదో ఒక కారణంతో మళ్లీ మళ్లీ తిప్పిస్తున్నారని సగటు వ్యక్తి ఆవేదన వ్యక్తపరుస్తున్నారు రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది లైసెన్స్ రెన్యువల్ రిజిస్ట్రేషన్ ఫిట్నెస్ కోసం వచ్చే వారికి పరోక్షంగా మధ్యవర్తితో పనులు జరుగుతాయని నేరుగా వెళితే ఏ పని జరగదని సూచిస్తున్నారని సమాచారం సగటు వాహనదారుడు నేరుగా వెళ్లి ఏ పని చేసుకుందామన్న సవాలక్ష కారణాలు చూపుతూ ఫైళ్లను నత్తనడకన ముందుకు తీసుకెళ్తూ మూలకు వేయడం జరుగుతుంది ప్రభుత్వానికి చెల్లించవలసిన కార్యాలయంలో జరిగే ఏ రిజిస్ట్రేషన్ కైనా రెన్యువల్స్ కైనా కట్టాల్సిన చలానా కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేస్తూ క్రింది స్థాయి నుండి పై అధికారుల వరకు తమ తమ వాటా తీసుకుంటూ కార్యాలయాన్ని అవినీ తి మయంగా మారుస్తున్నారని వినికిడి ఇక్కడ మధ్యవర్తులు చెప్పిన విధంగా అధికారులు నడుచుకుంటున్నారని మధ్యవర్తులు అధికారులకు మధ్య కోడ్ ఏర్పాటు చేసుకొని ఎవరికి అనుమానం కలవకుండా తమ పనులు కానిస్తున్నారని కోడ్ లేకుండా వెళ్తే ఏ పని జరగదని ఇది నిత్యం కార్యాలయంలో జరుగుతుందని వాహనదారులు ఆరోపిస్తున్నారు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు వాహన రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని సూచించే రవాణా అధికారులు మాత్రం రూల్స్ పాటించకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు జగిత్యాల జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో వాహనాలను తనిఖీ చేసే అధికారి కారుకే నెంబర్ ప్లేట్ లేకపోవడంతో వీరికి బాధ్యతలపట్ల ఎంత చిత్తశుద్ధితో ఉన్నారో తెలుస్తుంది ఇప్పటికైనా సదరు అధికారి తన వాహనానికి నెంబర్ ప్లేట్ అమర్చి బాధ్యతగా వ్యవహరించాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు

# దళితుల భూములు తిరిగి ఇచ్చేయాలి

## శాసనసభలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూర్, ప్రభాతవార్త :** హరిత హారం, క్రీడా ప్రాంగణాలు, స్మశాన వాటికల కోసం తీసుకున్న దళితుల భూములను తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం హైదరాబాదులో నిర్వహించిన శాసనసభ సమావేశా ల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సభలో ప్రస్తావిస్తూ గతంలో ప్రభుత్వం దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములను హరితహారం, క్రీడా ప్రాంగణాలు, స్మశాన వాటికల నిర్మాణాల పేరిట బెదిరింపులకు గురిచేసి తీసుకున్నారని,వాటన్నింటిని దళితులకు తిరిగి ఇచ్చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఇచ్చిన భూములను ప్రజా అవసరాల పేరిట తిరిగి తీసుకోవడం వల్ల దళితులకు అన్యాయం జరిగిందని ఆ భూములను తిరిగి ఇచ్చి న్యాయం చేయాలని తెలిపారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. చొక్కారా వుపల్లెలో భూసమస్యను పరిష్కరించాలి..మానకొండూర్ నియోజకవర్గం లోని గన్నేరువరం మండలం చొక్కారావుపల్లిలో కొంతమంది రైతులకు సంబంధించిన పట్టా భూముల విషయంలో ధరణిలో జరిగిన తప్పిదాన్ని సవరించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సభలో కోరారు. చొక్కారావుపల్లెలో కొంత మంది రైతులు 1958 నుంచి పట్టా భూములు కలిగి ఉన్నారని, సర్వే నెంబర్ లో 163 ఎకరాల పట్టా భూములు కాగా, ధరణిలో 153 ఎకరాలను ప్రొహిబిటెట్ గా చూపించిన విషయాన్ని సభా దృష్టికి తీసుకు వచ్చారు. ధరణిలో దొర్లిన తప్పిదం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని, అవసరాల నిమిత్తం ఆ భూములను విక్రయించలేకపోతున్నారన్నారు.ఈ సమస్యను పరిష్కరించాలని గత ప్రభుత్వానికి అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేసినా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిలో దొర్లిన తప్పిదాలను వెంటనే సవరించి చొక్కారావుపల్లె రైతులకు న్యాయం చేయాలని ఏమ్మెల్యే రెవెన్యూ శాఖామంత్రిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకు వస్తున్న భూమాతను ధరణి మాదిరి కాకుండా చూడాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు.

# నిలకడగా గురుకుల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి

**కోరుట్ల/మెట్పల్లి, ప్రభాతవార్త :**మెట్పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థుల అస్వస్థతకు గురి కాగా పట్టణంలోని కేశవ అన్వేష్, న్యూ లైఫ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటన తెలిసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, మెట్పల్లి ఆర్. డి, ఓ, శ్రీనివాస్ తో కలిసి అస్వస్థతకు గురి అయిన ఓంకార్ అఖిల్, బోద యశ్విత్ విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. తదుపరి పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించి ప్రిన్సిపాల్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రం చేస్తూ, గుంతలు పూడ్చి, పిచ్చి మొక్కలను తొలగించ వలసిందిగా ఆదేశించారు, మెట్పల్లి, కోరుట్ల మున్సిపాలిటి సిబ్బందిని పాఠశాలలోని పరిసరాలను పరిశుభ్ర పరుచ వలసిందిగా ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని విద్యార్థుల ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తూ, పాఠశాలలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్, డాక్టర్ల బృందంతో కలిసి ఆసుపత్రి లోని విద్యార్థులను సందర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. తదుపరి పెద్దాపూర్ గురుకులాన్ని సందర్శించి విద్యార్థులను పరీక్షించారు. విషపురుగు కాటువల్ల అస్వస్థతకు గురి అయిన మెట్పల్లి శివాజీ నగర్ కు చెందిన ఓంకార్ అఖిల్ 13 సం, సిరిసిల్ల చెందిన బోద యశ్విత్



13సం. 8వ తరగతి విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందనీ జిల్లా వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఏ శ్రీనివాస్ జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. అంజిత్ రెడ్డి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డిఆర్‌డిఓ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ డి అర్ డి ఓ కార్యాలయం లో అభివృద్ధి పనుల పై అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గం మంజూరైన ఇజీ ఎస్ నిదుల పనుల పురోగతి పై చర్చించారు.జగిత్యాల నియోజకవర్గం లో శిధిలావస్థలో ఉన్న వెటర్నరీ ఆసుపత్రి పునః నిర్మాణం పై చర్చించారు. జగిత్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు, వంట గది,ప్రహారి గోడ నిర్మాణం మోలిక సదుపాయాల పై చర్చించారు. గ్రామ పంచాయతీ నూతన భవనాలు పురోగతి పై చర్చించారు జగిత్యాల నియోజకవర్గం మంజూరైన నిదులు,కేటాయింపు పై అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో డి అర్ డి ఒ రఘువరన్,జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్, ఎ పి డి మదన్ మోహన్,డి ఈ ఓ రాము నాయక్, పి అర్ డి ఇ మిలింద్, ఎ ఇ లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మతిభ్రమించి మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

## జాతీయ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** అరెస్టులతో మాలను అణిచివేయాలని చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారు ఖబర్దార్ ఈరోజు మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా మనకొండూర్ నియోజకవర్గలో జాతీయ మాల మహానాడు నేతలను ముందస్తు అరెస్టు చేసి తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక అంజనేయులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య గార్లు మాట్లాడుతూ, వర్గీకరణ ఇతర రాష్ట్రాలు వ్యతిరేకిస్తుంటే తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి గారు వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడడం అదేవిధంగా మొన్న జరిగిన మాదిగ గ్లోబల్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మేము ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని తెలపడాన్ని తీవ్రంగా



ఖండిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ పై వేసిన ఏక సభ్య కమిషన్ విచారణ పూర్తికాకుండానే కమిషన్ ను ప్రభావితం చేసేలా ముఖ్యమంత్రి వర్గీకరణకు అనుకూలమని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలా మతిభ్రమించి మాట్లాడటం సిగ్గుచేటని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ను మానుకోవాలని, మాల జనాభా ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో మా వాటా మాకు కేటాయించాలని డిమాండ్ చేశారు, 341 ఆర్టికల్స్ సవరణ లోభాగంగా ఎస్సీ వర్గీకరణను పార్లమెంట్లో చట్టం ద్వారా మాత్రమే సవరణ చేయాలని, కానీ ఇది మెజార్టీ రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నందున పార్లమెంట్లో జరగదని భావించి, కుట్రపూర్వకంగా ఈ బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టు ద్వారా తీసుకు వచ్చిన ఈ రాజ్యాంగ విరుద్ధమైన తీర్పును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలను మాలుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి రాజ్యాంగాన్ని రక్షించుకుంటామని పిలుపునిచ్చారు.

# ఘనంగా కొరివి కృష్ణస్వామి వర్ధంతి వేడుకలు



**మానకొండూర్, ప్రభాతవార్త:** మానకొండూరు మండల కేంద్రంలో కొరిమి కృష్ణ స్వామి ముదిరాజ్ 57 వ వర్ధంతి వేడుకలను నియోజకవర్గ ఇంచార్జ్ కొరివి కృష్ణస్వామి రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పిట్టల నగేష్ ముదిరాజ్ పిలుపుమేరకు గట్టు రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో పల్లె మీద బస్టాండ్ వద్ద ఘనంగా కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ వర్ధంతి వేడుకల నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ముదిరాజుల జాతిపిత బహుముఖ ప్రజ్ఞాశాలి స్వతంత్ర సమరయోధులు కొరివి కృష్ణ స్వామి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల కనకయ్య ముదిరాజ్,పెసర కుమారస్వామి ముదిరాజ్, పప్పు సమ్మయ్య ముదిరాజ్, బోయిని వెంకటేష్ ముదిరాజ్, బైక రాజమోళి ముదిరాజ్,బొల్ల శ్రీనివాస్ ముదిరాజ్,తులా శేఖర్, మహేందర్,నెల్లి శంకర్, ముదిరాజ్, పిట్టల మధు ముదిరాజ్, నెల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా మంత్రి పదవి బర్తరఫ్ చేయాలి



## అమిత్ షాపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** దేశానికి దిక్సూచి అయిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలు తీవ్రంగా కలిచి వేశాయని, బిజెపి నాయకత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే అమిత్ షాను కేంద్రమంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి, అమిత్ షాపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవుడు వేరు అంబేద్కర్ వేరు అని దేవుని పూజిస్తాం అంబేద్కర్ ని గౌరవిస్తామని చెప్పారు.దేవుడు అంబేద్కర్ మధ్య చిచ్చుపెట్టిన రాజ్యాంగంపై అవగాహన లేని వ్యక్తి కేంద్ర మంత్రి పదవిలో ఉండటం దేశ ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని అభివర్ణించారు. పార్లమెంట్ లో అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్ అని తలిచే కంటే దేవుళ్ళని తలిస్తే స్వర్గానికి పోతారంటూ వాఖ్యానించిన అంబేద్కర్ ను అభిమానించే కోట్లాదిమంది దళితులు, గిరిజనులు,బలహీన వర్గాల ప్రజల మనోభావాలను అమిత్ షా అవమానపరిచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతం కాదని బిజెపి, ఆర్ఎస్ఎస్ యొక్క మూల సిద్ధాంతంలో భాగమేనని అన్నారు. గతంలో కూడా అనేకసార్లు కేంద్ర మంత్రులు,ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సైతం రిజర్వేషన్లను సమీక్షించాలని, భారత రాజ్యాంగాన్ని మార్చడానికి అధికారంలోకి వచ్చామని తెలిపారని స్పష్టం చేశారు .మొన్నటి ఎన్నికల సమయంలో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని, అంబేద్కర్ ఒక్కరే రాజ్యాంగాన్ని రాయలేదంటూ అనుచిత వ్యాఖ్య లు చేశారని గుర్తు చేశారు.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్లాదిమంది దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండించకపోగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్ధించే విధంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసేదాకా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.అ నంతరం మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన అమరులపై ఇలా బిజెపి ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఈ దేశంలో గొంతెత్తిన ప్రతి ఒక్కరిపై బిజెపి నేతలు అక్కసుతో మాట్లాడుతున్నారని ఇదోరకం నయా దందాకు తెరలేపారని విమర్శించారు. ఇలాంటి నీచ వ్యాఖ్యలు దౌర్భాగ్యపు పనులు మానుకోకుంటే భవిష్యత్తులో బిజెపికి అడుగడుగున గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జి పురుమళ్ళ శ్రీనివాస్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్, నాయకులు సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఆర్ష మల్లేశం,ఆకుల నర్స య్య,గంట శ్రీనివాస్,కాషెట్టి శ్రీనివాస్,మెండి చంద్ర శేఖర్,కుర్ర పోచయ్య,షబానా మహమ్మద్, ముల్కల కవిత,సలీం,జ్యోతి రెడ్డి,రజితా రెడ్డి, మెరాజ్,అస్తపురం తిరుమల, మహాలక్ష్మి,శేహెన్ష,అష్రాఫ్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ ప్రజెంటేషన్‌కు ఎంపికైన పారమిత ఉపాధ్యాయుడు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** కరీంనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన గణితశాస్త్ర ఉపాధ్యాయుడు లలిత్ మోహన్ సాహు యస్.సి.ఇ.ఆర్.టి. తెలంగాణ ఆధ్వర్యంలో 21 డిసెంబర్ 2024 న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో సెమినార్ పేపర్‌ను సమర్పిం చడానికి ఆహ్వానించబడ్డారని పాఠశాల డైరెక్టర్ హన్మంతరావు,గురువారం తెలిపారు. "గణితాన్ని ఆనందదాయకమైన సాహసంగా మార్చడంలో వేద గణితం" అనే అంశంపై ఆయన పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నారు. ఈ పరిశోధన పత్రం ప్రాథమికంగా వేద గణితాన్ని గణిత అభ్యాసంలోకి తీసుకురావడం వల్ల కలిగే ప్రయోజనాలపై దృష్టి సారించిందన్నారు.ముఖ్యంగా విద్యార్థులకు సమస్యలను వేగంగా,సరిగ్గా పరిష్కరించడంలో సహాయపడుతుందన్నారు. ఫలితంగా విద్యార్థుల విజయావకాశాలను పెంచుతుందని తెలిపారు.. రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌ని స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (యస్.సి.ఇ.ఆర్.టి), తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. మొత్తం తెలంగాణ రాష్ట్రం నుండి 31 పేపర్లు సెమినార్ ప్రెజెంటేషన్ కోసం యస్.సి.ఇ.ఆర్.టి. ద్వారా ఆహ్వానించబడ్డాయని చెప్పరు. ఈ సెమినార్ కు ఎంపికైన సాహు ని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు,వి.యు.యం. ప్రసాద్, రాకేశ్, వినోద్ రావు,హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## సీఎం కప్ పోటీల్లో అద్విత విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో జరుగుతున్న సీఎం కప్ పోటీలలో అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అసమానమైన ప్రతిభను కనబరిచి పలు ఈవెంట్లలో విజయాలను సాధించారు.పాఠశాల విద్యార్థులు అథ్లెటిక్స్ 60 మీ,200 మీ ల బాలికల విభాగంలో ద్వితీయ, తృతీయ స్థానాలను,సుభిక్ష(7 వ ) కైవసం చేసుకుంది.అండర్ 14 బాలికల ఖో ఖో విభాగంలో విద్యాదీప్తి, ఆకాంక్ష లు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.బాలుర విభాగంలో పన్విత్ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ అనుదీప్ సొగాని మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక వార్షిక క్రీడా క్యాలెండర్ ను ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేసుకొని, అత్యుత్తమ వివిధ విభాగాల కోచ్ లచే నిత్యం చక్కని శిక్షణతో క్రీడా నైపుణ్యాన్ని విద్యార్థులలో పెంపొందించడం జరుగుతుందన్నారు. అకడమిక్స్ తో పాటు, విద్యార్థులు ఈ సంవత్సరం పలు టోర్నమెంట్లలో విజయాలు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను, కోచ్ లను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతా మాధురి, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన ఏఎంవిఐలు



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** రవాణా శాఖలో గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయగా గురువారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నియమించిన ఆరుగురు ఏ ఎం వి ఐ లు గురువారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కేంద్రంలో గల రవాణా శాఖ కార్యాలయంలో ఉప రవాణా శాఖ అధికారి పెద్ది పురుషోత్తం ను కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించే విధంగా పాటుపడాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనలో రవాణా శాఖ కు ఎంతో ప్రాధాన్యతను కల్పించి అగ్రకామిక నిలిచిన ఘనత ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. రానున్న రోజుల్లో తమ రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ తోపాటు పలు పథకాలను వాహనదారులకు ప్రజల వద్దకు తీసుకెళ్లి మరింత అభివృద్ధి చేసే దిశగా పాటుపడతామన్నారు. వాహనదారులు చెల్లించాల్సిన పన్నులను కూడా వసూలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఐ లు శ్రీకాంత్ చక్రవర్తి, రవికుమార్, ఏఎం వి ఐ స్రవంతి, లతోపాటు ఏఎంవిఐ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు సెయింట్ జార్జ్ విద్యార్థుల ఎంపిక



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో బుధవారం జరిగిన జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలలో సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(సిబియస్ఈ) విద్యార్థులు పాల్గొన్నారు.అందులో ఉత్తమ ప్రదర్శన టేబుల్ టెన్నిస్ విభాగంలో రిషికేష్ , పునీత కనపరచగా బాస్కెట్ బాల్ విభాగంలో రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు తరుణ్ కుమార్, హానన్,వర్షితలు ఎంపిక అవడం జరిగిందనీ స్కూల్ యాజమాన్యం తెలిపింది.. స్కూల్ చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి విద్యార్థులను,టేబుల్ టెన్నిస్ కోచ్ జగన్,బాస్కెట్ బాల్ కోచ్ వెంకటేష్ లను అభినందించారు.



## జిల్లాస్థాయి సీఎం కప్ పోటీల్లో మైనారిటీ విద్యార్థుల ప్రతిభ

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మైనారిటీ గురుకుల మానకొండూర్ బాలుర విద్యార్థులు జిల్లాస్థాయి సీఎం కప్ పోటీల్లో సత్తా చాటారని ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. వాలీబాల్‌లో ఎం.విష్ణు, టి.సిద్దు గోల్డ్ మెడల్, ఖోఖోలో డి.అభిషేక్, జి.ప్రసూన్, కె.రామ్ చరణ్ సిల్వర్ మెడల్స్, సబ్ జూనియర్ బాక్సింగ్‌లో ఎండీ.సోహైల్ రజత పతకం, సాఫ్ట్ బాల్‌లో ఎం.విష్ణువర్ధన్ స్వర్ణ పతకాలు సాధించినట్లు వివరించారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. భవి ష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయుడు కె. కుమారస్వామి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒంటి కాలితో శబరిమలై కొండలు దాటుతున్న అయ్యప్పస్వామి

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*

ప్రతి మనిషిలో దైవత్వం ఎక్కడో ఒక చోట ఉండితీరుతుంది. అనడంలో సందేహం లేదు. మనిషిలో ఎదైన సాధించాలంటే.. పట్టుదల ఉండాలే కానీ, పట్టుకొమ్మ దొరికి తీరుతుంది. ఇక్కడ కూడా అక్షరాల అయ్యప్ప స్వామి దీక్షలు స్వీకరించి, మండల దీక్షలు పూర్తి చేసి, శబరిమలై చేరాలనుకున్న ఆ అంగవైకల్యం కల్గిన ఆ భక్తుని చిరకాల కోరిక నెరవేరింది. వివరాల్లోకి వెళ్తే.. అయ్యప్ప మాల ధరించిన స్వాములు గత నెల 16వ తేది నుండి నిరంతరం లక్షల సంఖ్యలో శబరిమలై సన్నిదానం చేరుకుని, స్వామికి మొక్కులు చెల్లి ంచుకుంటున్నారు. ఈ ప్రయాణంలో పెద్దపాదం.. చిన్నపాదం.. రెండు కాలినడకన దారులు ఉంటాయి. ఒకే కాలు ఉన్న ఒక అయ్యప్ప స్వామి మండల దీక్షలు పూర్తి చేసి, గురువారం శబరిమలై చిన్నపాదంలో కొండలెకుతున్న దృశ్యాలు చూసిన స్వాములకు ఎంతో స్ఫూర్తిని, ఉత్తేజాన్ని ఇచ్చాయి. ఈ ప్రయాణం ఎంతో కష్టతరమైంది. కొండపైకి నడవడానికి సరైన మార్గం లేక కొండలను ట్రెక్కింగ్ చేయవల్సి ఉంటుంది. అం ఖనప ప్పటికి అతనిలో కొండంత భక్తిభావం ఆ అంగవైకల్యం ఉన్న కాలితోనే కొండలు, గుట్టలపై నడుస్తూ కనిపించాడు. దైవత్వం ముందు అంగవైకల్యం చిన్నబో యిందని, స్వామియే శరణం అయ్యప్ప అంటూ సన్నిదానం చేరి మొక్కులు చెల్లించుకున్న స్వామి మనందరికి ఆదర్శం కావాలని కోరుకుందాం.



# వరి కొయ్యలు కాల్చడంతో పంట దిగుబడి తగ్గుతుంది

## జిల్లా వ్యవసాయ అధికారి

*వీణవంక, ప్రభాత వార్త:*



పంట పొలాల్లో వరి కొయ్యలు కాల్చడముతో పంటల దిగుబడి తగ్గుతుందని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి అన్నారు. గురువారం వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామ శివార్లోని పంట పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి తన మండల సిబ్బంది కలిసి వరి కొయ్యలను కాల్చిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల తో ఆమె మాట్లాడుతూ.... కొయ్యలను కాల్చడం ద్వారా పంటలకు మేలు చేసే కీటకాలు, వాన పాములు నశించి భూసారం తగ్గి పంట తిగుబడి తగ్గుతుందని వివరించారు. అంతే కాకుండా కొయ్యలను కాల్చడం ద్వార ఆస్తి, ప్రాణ నష్టం, మంటలు వ్యాపించి బోర్లు, వైర్లు, మోటార్లు కాలిపోయి పక్క రైతులతో వివాదాలు సంభవిస్తాయని తెలిపారు. కాల్చడం ద్వారా నేలలోని సేంద్రియ కర్బనం కార్బన్ మోనాక్సైడ్ గా మారి ఉష్ణోగ్రతలు గా మారే అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు. కొయ్యలను కాల్చకుండ కలియ దున్నడం ద్వారా కంపోస్ట్ గా మారి పంట దిగుబడి పెరిగి రైతులకు ప్రయోజనకారిగా మారుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి గణేష్, విస్తారణ అధికారి సిహెచ్ రాకేష్ తో రైతులు పాల్గొన్నారు.

# మోసగించిన వ్యక్తి అరెస్ట్

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*



డబ్బుల విషయంలో మోసగించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన వేములవాడ పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... వేములవాడ టౌన్ పరిధిలో యూనియన్ బ్యాంకులో శాత్రాజుపల్లి చెందిన గుడిసె మాణిక్యం వ్యక్తి డబ్బులు 20,000 రూపాయలు అతని అకౌంట్ నుండి తీసుకుని లెక్క పెట్టేటప్పుడు పక్కనే ఉన్నటువంటి సిరిసిల్లకు చెందిన పిసుక వెంకటేష్ మాయమాటలు చెప్పి తను లెక్కబెడుతానని అతని నుండి డబ్బులు తీసుకుని అందులో నుంచి 2000 రూపాయలు అతనికి తెలియకుండా తీసి మిగిలిన డబ్బులు అతనికి ఇచ్చి అక్కడ నుంచి పారిపోయాడని, మాణిక్యం ఫిర్యాదు మేరకు పోలీస్ కేసు నమోదు చేసి నిందితుడు పిసుక వెంకటేశంను పట్టుకొని గురువారం రిమాండ్ కు తరలించడం జరిగిందని వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. వీర ప్రసాద్ తెలిపారు.

# కేటీఆర్ పై కేసు పూర్తి రాజకీయ కక్ష సాధింపే

## -- కాంగ్రెస్ సర్కారు దుశ్చర్యలను భరించేది లేదని హెచ్చరిస్తున్నా

## -- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన కేసు పూర్తిగా అక్రమమని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... ఫార్ములా - ఈ కార్ రేసింగ్ అవకతవకల పేరుతో కేటీఆర్పై పెట్టిన కేసు రాజకీయ కక్ష సాధింపులో భాగమని ఆయన ఆరోపించారు. కేటీఆర్ను కేసులతో వేధిస్తే బీఆర్ఎస్ శ్రేణుల స్ఫూర్తి దెబ్బతిందని భావిస్తే అది రేవంత్ రెడ్డి సర్కారు భ్రమ మాత్రమే అని అన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న కేటీఆర్ లాంటి నేతలపై తప్పుడు ఆరోపణలు పెట్టడం కాంగ్రెస్ దుర్మార్గ పాలనకు ఉదాహరణ అని పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై పోరాడుతున్నందుకే కేసులు, కేటీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్ర ఇమేజ్ పెంచేందుకు ఆయన చేస్తున్న కృషికి ప్రజల మద్దతు పెరుగుతుండటమే కాంగ్రెస్ ప్రభుత్వానికి భయాన్ని కలిగించిందని కౌశిక్ రెడ్డి అన్నారు. రేవంత్ సర్కారు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా, రాజకీయ కక్ష సాధింపుతో వేధింపులకు పాల్పడుతోందని ఎద్దేవా చేశారు. తప్పుడు కేసులతో కేటీఆర్ను భయపెట్టే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ ఆగడాలను బహిర్గతం చేస్తోంది అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను అడ్డుకుంటామని, కేటీఆర్ పై పెట్టిన తప్పుడు కేసులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడు చర్యలకు దిగితే బీఆర్ఎస్ శ్రేణులు ఎదుర్కొంటారు అని అన్నారు. కేటీఆర్ లాంటి నేతలపై తప్పుడు కేసులు పెడితే ప్రజా సమస్యలపై పోరాటం ఇంకా ఉధృతంగా సాగుతుంది అని స్పష్టం చేశారు. రైతుల నుండి యువత వరకు మద్దతు ఆయనకు ఉంటుందని కౌశిక్ రెడ్డి వెల్లడించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటీఆర్ పై కేసు పెట్టడం దుర్మార్గం అని, నిజాలను వెలుగులోకి తీసుకొచ్చి, కాంగ్రెస్ కుట్రలను పటాపంచలు చేయడం బీఆర్ఎస్ నాయకుల కర్తవ్యం అని అన్నారు. నిరంకుశ పాలనపై గట్టిగా పోరాటం కేటీఆర్ పై పెట్టిన తప్పుడు కేసు రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్యాన్ని కించపరిచే చర్య అని అభివర్ణించిన కౌశిక్ రెడ్డి, రేవంత్ సర్కారు విధానాలను ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సమావేశం కోసం పిలుపు రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ ఆగడాలను గమనించి, దీనికి తీవ్రంగా ప్రతిఘటించాలని, కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసును తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు.

## హుజూరాబాద్ వార్త

# మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు

*హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడికి మాల మహానాడు పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం హుజురాబాద్ మాల మహానాడు నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సొల్లు బాబు, మాల ఉద్యోగుల సంఘం నాయకులు పాక సతీష్, పసుల స్వామి, కోడిగుటి ప్రవీణ్, కోడం నరసింగం, నీరటి రవి లు ఉన్నారు

# విద్యార్థుల విజ్ఞాన యాత్రల కోసం ఆర్టీసీ బస్సులు

## -- డిపో మేనేజర్ రవీంద్రనాథ్

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



ప్రభుత్వ విద్యాసంస్థలు, గురుకుల పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలకు, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలకు అతి తక్కువ ఖర్చుతో టిఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయని హుజురాబాద్ డిపో మేనేజర్ వి. రవీంద్రనాథ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సూపర్ లగ్జరీ, ఎక్స్ ప్రెస్, పల్లె వెలుగు బస్సులు కెపాసిటీని బట్టి వినియోగించుకోవచ్చని, ఈ అవకాశాన్ని విద్యాసంస్థల ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు 9959225924, 9704833971 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# హుజురాబాద్ లో మిని క్రిస్మస్ సంబరాలు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎక్లెసియా మినిస్ట్రీ రెవరెండ్ డాక్టర్ డి. డేవిడ్ రాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు బుధవారం అర్ధరాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కీర్తనలు ఆలపించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం మాజీ ఎస్సీ కార్పొరేషన్ బండ శ్రీనివాస్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ డేనియల్ డి. డేవిడ్ రాజు దయామని, పాస్టర్స్ ఏసుదాసు, రెవరెండ్ డాక్టర్ పిఆర్ నెల్సన్, ప్రేమ్ కుమార్, ఆనంద్, మార్క్, సామ్సన్ జాషువా, ఏలియా తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలో భాగమే అమిత్‌షా వ్యాఖ్యలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలో భాగమే కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేశారని వామపక్ష పార్టీల, దళిత సంఘాల నాయకులు కె.కనకరాజు, వై.యాకయ్య, ఐ.కృష్ణ, జూపాక శ్రీనివాస్, మాదాసి రామ్మూర్తి, కాంపల్లి సతీష్, కవ్వంపల్లి స్వామిలు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వామపక్ష పార్టీల, దళిత సంఘాల ఆధ్వర్యంలో గోదావరిఖని మున్సిపల్ టి.జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, అంబేద్కర్ సేవలను బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద ప్రభుత్వం తుడిచి పెట్టే విధంగా కుట్రలు చేస్తుందని అన్నారు. తక్షణమే కేంద్ర హోం శాఖ మంత్రి సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోలో నాయకులు గౌతం గోవర్ధన్, వేల్పుల కుమారస్వామి, సారయ్య, ఈ.నరేష్, పులి మోహన్, తోకల రమేష్, ఆరెల్లి పోచం, మహేశ్వరీ, గుమ్మడి వెంకన్న, చంద్రశేఖర్, కన్నం లక్ష్మినారాయణ, రమేష్ కుమార్, రేణుక, తిరుమల తదితరులున్నారు.

# అయ్యప్ప స్వామి చల్లని దీవెనలు ప్రజలపై ఉండాలి

## - రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

అయ్యప్ప స్వామి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వేడుకున్నారు. గోదావరిఖని పోచమ్మ దేవాలయం ఆవరణలో శ్రీ ధర్మ శాస్త్ర నిత్యాన్నదాన వేదిక వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వామి వారి పడి పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. కౌటం బాబు గత 36 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామి దీక్షను తీసుకొని ధర్మశాస్త్ర నిత్యాన్నదాన వేదిక ఏర్పాటు చేసి ఎన్నో ఏళ్లుగా అన్నర్థులకు అన్నదానం చేయడం గొప్ప విషయమని అన్నారు. అ కార్యక్రమంలో ధర్మశాస్త్ర వేదిక వ్యవస్థాపకులు కౌటం బాబు, రఘుసింగ్, కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణవేణి, గాదం విజయ, నాయకులు నారాయణదాసు మారుతి, పర్లపల్లి రవి, కుడుదుల శ్రీనివాస్, మహేందర్, వెంకన్న, ముద్దసాని సంధ్యారెడ్డి, ఆవునూరి వెంకటేష్ తదితరులున్నారు.



# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

## -సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు అన్నారు గురువారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి జిల్లా స్థాయి సీఎం కప్ బాలికల పోటీలను జెసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని క్రీడల్లో రెండు శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించడం ఎంతో సంతోషమని క్రీడాకారులు తమ ప్రతిభను చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యేవిధంగా క్రీడల్లో పాల్గొనాలని జెసి క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి సురేష్, డి ఐ ఈ ఓ కల్పన, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, పిడి , పిఈ టి లు ,అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారిణీలు

ప్రభాతవార్త ఎలిగేడు :

తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా సుల్తానాబాద్ కళాశాల ఆవరణంలో జరిగిన సీఎం కప్ పోటీల్లో కబడ్డీ బాలికలకు భాగంలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని మీనుగు భూలక్ష్మి కనుకుట్ల పూజ జడ్.పి.హెచ్.ఎస్ సుల్తాన్పూర్ విద్యార్థిని భూసారపు వైష్ణవి జడ్.పి.హెచ్.ఎస్ దూళికట్ట విద్యార్థినులను ఎంఈఓ నరేంద్ర చారి కాంప్లెక్స్ హెచ్ఎం గంద్ర దేవేందర్ రావు దూళికట్ట హెచ్ఎం సదయ్యలు విద్యార్థినులను అభినందించారు ఆటలను ప్రోత్సహిస్తూ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంలో మెలుకువలు నేర్పిన పీడీలు ప్రణయ్ శ్రీకాంత్ శ్రీను లను ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు



# సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## – సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



సమగ్ర శిక్ష ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. గత పది రోజులుగా నిరవధిక సమ్మెలో ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని గురువారం సిఐటియు ప్రతినిధుల బృందం సందర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు పేస్కేల్ అమలు చేయాలని, జీవిత బీమా, ఆరోగ్య బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ ప్రతినిధి బృందాన్ని చర్చలకు పిలిచి పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ, కార్మికుల సమస్యలను విస్మరించింది, ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించారని, ప్రభుత్వం స్పందించేదాకా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి.జ్యోతి, సీపల్లి రవీందర్, ఎండి.ఖాజా తదితరులున్నారు.

# ఒలంపిక్ రాష్ట్ర ఈసీ నెంబర్ కు సన్మానం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

తెలంగాణ ఒలంపిక్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన క్రీడాకారుడు చిలివేరి మహేందర్ ఎన్నికైన సందర్భంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి సీఎం కప్ బాలికల పోటీల్లో మహేందర్ ను ఘనంగా సన్మానించారు. పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు ,డిఐఈఓ కల్పన , జిల్లా డివైఎస్ ఓ సురేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గాజుల రాజమల్లు, పారుపల్లి గణపతి, బిరుదు కృష్ణ, ముస్తాల రవీందర్, కుమార్ కిషోర్, బైరగోని రవీందర్, గెల్లు మధుకర్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.



# పెద్దపల్లి వార్త



# మాల సంఘం నాయకుల ముందస్తు అరెస్ట్

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తారని జాతీయ మాల మహానాడు నాయకులను గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో జాతీయ మాల మహానాడు రామగుండం నియోజక వర్గ అధ్యక్షులు మాలెం మధు, నాయకులు పిట్టల వెంకటి, కడమండ శ్రీహరి, దేవీ లక్ష్మినర్సయ్య, నారాయణ తదితరులున్నారు. వారిని అదుపులోకి తీసుకొని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆకస్మికంగా ఎదురయ్యే ఉపద్రవాల నుంచి బయటపడటంపై గోదావరిఖని సప్తగిరి కాలనీలో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్) ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. ప్రమాదవశాత్తు నీళ్లలో జారిపడటం, పిడుగులు పడటం, వరదలు రావడం వంటి విపత్తులు ఎదురైనప్పుడు బాధితులు, చుట్టూ పక్కల వారు ప్రతిస్పందించాల్సిన తీరుపై ఎన్‌డిఆర్‌ఎఫ్ ప్రతినిధులు అవగాహన కల్పించారు. అలాగే గ్యాస్ సిలిండర్ మంటలు, కరెంట్ షాక్ వంటి ప్రమాదాల బారీన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గుండె పోటు వచ్చినప్పుడు సిపిఆర్ చేయడం గురించి కూడా ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ పదవ బెటాలియన్ విజయవాడ కమాండర్ ఐఎన్ఎస్ పి.బబ్లూ విశ్వాస్ ఆధ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి, నగర పాలక సంస్థల అధికారులు రామన్, శ్రీధర్ ప్రసాద్, ఫైర్ ఆఫీసర్ లక్ష్మినారాయణ, ఎంఇఓ చంద్రయ్య, వివిధ శాఖల అధికారులు మధూకర్ తదితరులున్నారు. అదేవిధంగా గతంలో వరద ముంపునకు గురై లోతట్టు ప్రాంతాలతోపాటుగా గోదావరి నది తీరాన్ని బృందం సందర్శించింది. లోతట్టు ప్రాంతాల్లో వరద నివారణ, సహాయ చర్యలు చేపట్టడంపై అధికారులకు అవగాహన కల్పించారు.

# మాల సంఘం నాయకుల ముందస్తు అరెస్టు

జూలపల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో అసెంబ్లీ సమావేశాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చిన మాల సంఘం నాయకులు కంకణాల జ్యోతిబసు మాట్లాడుతూ ముందస్తు అక్రమంగా అరెస్టు చేసి జూలపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.ఈ అక్రమ అరెస్టుకు భయపడలేదు.యుద్ధమని మరింత రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేయడం లక్ష్యంగా మాల సంఘం పనిచేస్తుందని సందర్భంగా తెలియడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు గోడిసెల రవి,సొల్లు శ్యామ్,పాతకుల మహేష్,పోశం పాల్గొనడం జరిగింది.

# అలరించిన వెల్‌బేబీ షో

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ 2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలోని సెక్టార్ 3 డిస్పెన్సరీలో గురువారం నిర్వహించిన వేల్‌బెబీ షో ఆలరించింది. ముఖ్య అతిథిగా జిఎంబి.వెంకటయ్య హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ క్రమశిక్షణ, మంచి ఆరోగ్యపు అలవాట్లను చిన్నతనం నుంచే పిల్లలకు నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, పర్యావరణ అధికారి వేణు, డాక్టర్ పద్మ, డాక్టర్ సాహితి, ప్యారా మెడికల్ సిబ్బంది తదితరులున్నారు.

# అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాలి

..మాల మహానాడు అధ్యక్షులు కులమల్ల చంద్రయ్య

చొప్పదండి ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను పార్లమెంటులో అవహేళన చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య డిమాండ్ చేశారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా పై తక్షణమే ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు అంబేద్కర్ తమకు దేవుని కంటే ఎక్కువనే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే నీకు మంత్రి పదవి వచ్చిందని మర్చిపోయావా అమిత్ షా అని అన్నారు తక్షణమే యావత్ భారతదేశానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే బిజెపి మనుగడ లేకుండా చేస్తామని అన్నారు. అంబేద్కర్ను ఏక వచనముతో సంబోధిస్తూ మనోభావాలను దెబ్బతీశారని అన్నారు ఆయనపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే



చర్య తీసుకోకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అధ్యక్షులు కాటం శంకర్, మేకల అనిల్, ఈసరపు అజయ్, కళ్లెం రాజు, మాజి సంగ మండలవైస్ ప్రెసిడెంట్ సంభోజి సునిల్, కనకయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కడారి గంగరాజు, మండల యువ నాయకుడుపిట్టమానోహర్, నర్సయ్య, గొల్లవెంకట నర్సు, కుక్కలరామయ్య, డి.శ్రీదరరావు, డి.సాయి కిరణ్, బత్తుల నర సింహం, ముద్దమ్మ కుమార్, బత్తుల హరీష్, నరేష్, బత్తుల నర్సింగం అనంతుల లక్ష్మణ్ తదితరులుపాల్గొన్నారు.

## బాలికల గురుకుల కళాశాలకు రెండు గ్లీజర్లు వితరణ

..స్పందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలకు రెండు గ్లీజర్లను మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ వితరణగా అందజేశారు. ఈ మేరకు పేరెంట్స్ కమిటీ సభ్యులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లిసత్యమును కలిసి తమ పిల్లలు చలిలో స్నానాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని చలి విపరీతంగా ఉందని తెలుపగా ఆయన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ను విద్యార్థులకు గ్లీజర్ అందజేయాలని ఆదేశించారు వెంటనే ఆయన స్పందించి గురుకుల బాలికల విద్యార్థుల కోసం 25 లీటర్ల కెపాసిటీ కాల రెండు గ్లీజర్లను గురుకులానికి అందజేశారు. గురువారం కళాశాల ప్రిన్సిపల్ స్వాతికి రెండు గీజర్లను అందజేశారు. ఈ సందర్భంగా గురుకుల కళాశాల సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు విద్యార్థులకు భవిష్యత్తులో కూడా సహకారం అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కొట్టే అశోక్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు నాయకులు బండారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## మల్యాల లో జిల్లాస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు

మల్యాల, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఆల్ ఫోర్స్ పాఠశాలలో ఈనెల 20 నుండి నిర్వహిస్తున్నట్లు టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు, ఈ పోటీలలో పాల్గొన దలచిన క్రీడా కారులు మెన్, ఉమెన్, బాల బాలికలు11,13,15,17,19 సంవత్స రాల విభాగాల వారికి ఉదయం 11 గంటలకు ఒరిజినల్ ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరుకావాలని ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ చి వరి వారంలో జరిగే రాష్ట్ర స్థాయిక్రీడల లో పాల్గొంటారని పేర్కొన్నారు,

## క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రానికి చెందిన వద్దే పల్లి అనురాధ స్మారకార్థం వచ్చే జనవరి నెలలో మల్యాల క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ ఎం ఎం పి ఎల్ సీజన్ 2 కు సంబంధించిన పోస్టర్ ను గురువారం స్థానిక మార్కండేయ ఆలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు వద్దేపల్లి శశాంక్ తోపాటు స్థానిక నాయకులు పలువురు యువకులు పాల్గొన్నారు

## తాటిపలి గురుకుల విద్యార్థులకు రగ్గుల పంపిణీ

మల్యాల, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మల్యాల మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థులకు గురువారం జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బ్లాంకెట్స్ పంపిణీ చేశారు, కార్యక్రమంలో బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నేడు మల్యాలలో అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలోని ఒర్రె గడ్డ ప్రాంతంలో గల శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ 8వ వార్షికోత్సవం ఈనెల 20 శుక్రవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ వ్యవస్థాపకులు, నిర్వాహకులు మిట్టపల్లి లక్ష్మీనారాయణ తెలిపారు, ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం ఆలయంలో శ్రీ స్వామివారి మూల విరాట్ కి 108 కళాశాలతో అభిషేకం, బలిపీటాల ప్రతిష్టాపన, శ్రీ స్వామివారికి పంచామృత అభిషేకాలు, అనంతరం మధ్యాహ్నం మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని ఆయన కోరారు



# చొప్పదండి వార్త

## ఉద్యమ కళాకారుల సదస్సును విజయవంతం చేయాలి

మల్యాల, ప్రభాతవార్త



ఈనెల 21న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం మెయిన్ హాల్లో జరిగే తెలంగాణ ఉద్యమ కళాకారుల సదస్సు ను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా ఉద్యమ కారుల ఫోరం చైర్మన్ జవాజి శంకర్ కోరారు, తెలంగాణ సాధించడంలో ముందు వరుసలో ఉన్నటువంటి గ్రామీణ ప్రాంత కళాకారుల పట్ల చిన్నచూపు చూపడం వల్ల ఆదరణకు నోచుకోలేదని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం తెలంగాణ ఉద్యమకారులకు కళాకారులకు గ్రామీణ ప్రాంతా కళాకారులకు సరైనటువంటి సంపూర్ణ న్యాయం జరుగుతుందని భావించడం జరిగిందన్నారు, తెలంగాణ ఉద్యమ కళాకారుల గ్రామీణ కళాకారుల ఐక్యత చాటాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు, సదస్సుకు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు

## మాల నాయకుల ముందస్తు అరెస్ట్


చొప్పదండి ప్రభాతవార్త



జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మండలంలోని మాల మహానాడు నాయకులను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు ఈ మేరకు మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య నాయకులు సంబోజీ సునీల్, కడారి శంకర్ తదితరులను అదుపులోకి తీసుకున్నారు చలో అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారని మాల సంఘం నాయకులు ఆరోపించారు ప్రభుత్వం అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు

## ఆనందగిరి సుందర ధర్మశాస్త్ర ఆలయంలో అరట్టు మహోత్సవం

గంగాధర.. ప్రభాత వార్త



కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లోఆనందగిరి సుందర శాస్త్ర అయ్యప్ప దేవాలయంలో అరటు మహోత్సవం అంగరంగ వైభవంగా ఆలయ ధర్మకర్తలు శ్రీరాం శ్వేత మధుకర్ వారి ఆధ్వర్యంలో జరిపినారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి గురు స్వాములు అయ్యప్ప స్వాములు మరియు భక్తులు నాలుగు వీధుల ఊరేగింపు భజన అయ్యప్ప నామ సంకీర్తన చేసినారు ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదం తీసుకొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.




# అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలను దేశం సహించబోదు

- కేంద్ర మంత్రిగా అమిత్ షాను బర్త్ రఫ్ చేయాలి
- వేములవాడలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

వేములవాడ, ప్రభాతవార్త.



డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను దేశం సహించబోదని వేములవాడ డివిజన్ అంబేద్కర్ ప్రజా సంఘం నాయకులు అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అమిత్ షా దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలబిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూరాజ్యసభలో అంబేద్కర్‌ను స్మరించుకోవడం అమిత్ సాకు ఇష్టం లేక అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అంబేద్కర్‌ను తలుచుకోవడం కంటే దేవుణ్ణి తలుచుకుంటే ఏడు జన్మల స్వర్గ ప్రాప్తి పొందుతారని అనడంలో వారి అంహకారధోరణికి నిదర్శనమని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలో భాగమే కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేశారని, తక్షణమే కేంద్ర హోం శాఖ మంత్రి సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రిగా అమిత్ షాను బర్త్‌రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. జ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి బిజెపి పూర్తిగా వ్యతిరేకంగా చేస్తున్న కుట్రలను దేశం మొత్తం ఏకమై బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, మూలే కిషోర్, బత్తుల కమలాకర్, లింగంపల్లి కిరణ్, రాగుల రాంప్రసాద్, నీరటి ప్రసాద్, అక్కి సునీల్, నీరెటి శ్రీను, పిట్టల సతీష్, గుడిసె అరుణ్, నేదురి రాజు, గొంటి గణేష్, అఉలవాల అజయ్, దాసరి జగన్, పెగ్గర్ల రాజశేఖర్, అలువాల రాము తదితరులున్నారు.

## ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షునిగా బొజ్జ కనకయ్య

వేములవాడ, ప్రభాతవార్త.



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా బొజ్జ కనకయ్య ఎన్నికయ్యాడు. గురువారం వేములవాడలోని నృత్య కళానికేతన్ సేవా సంస్థ ప్రధాన కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా బొజ్జ కనకయ్య ఎన్నుకొని నియామక పత్రం అందజేసి సన్మానించారు. అదేవిధంగా ఉద్యమకారుల ఫోరం న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్‌కు కూడా నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు రాములు, వారాల దేవయ్య, మొగిళోజి లక్ష్మిరాజం, డొంగరి లక్ష్మిరాజం, బుర్రి శంకరయ్య, బొడ్డు నారాయణ, చిలుముల రమేష్ చారి, బిల్ల వెంకటేష్, నర్సయ్య, గుమ్మడి రాజేశం గౌడ్ తదితరులున్నారు.

## ఆర్ అండ్ బీ రోడ్డుకు సైడ్ బర్మ్ ఏర్పాటు చేయాలి

చందుర్తి డిసెంబర్ 19 ప్రభాతవార్త :

చందుర్తి మండలం బండపల్లి హన్మాజీపేట ఆర్ అండ్ బి రహదారికి సైడ్ బర్మ్ లేకపోవడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే రహదారికే సైడ్ బార్మ్ ఏర్పాటు చేయాలని చందుర్తి మండల బీజేవైఎం అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ అన్నారు, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు స్థానిక బిజెపి నాయకులతో కలిసి గురువారం వినతి పత్రాన్ని అందజేశారు, ఈ రహదారికే సైడ్ బర్మ్ లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే సైడ్ బర్మ్ నిర్మించాలని కోరారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గడ్డం లక్ష్మారెడ్డి, గడ్డం సతీష్ ఉన్నారు.

## వేములవాడలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వ విప్ హామీ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ అంబేద్కర్ విగ్రహ డెవలప్‌మెంట్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి పట్టణంలో గత 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఇటీవల కాలంలో చేస్తున్న అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణలో భాగంగా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అంబేద్కర్ విగ్రహ డెవలప్‌మెంట్ జేఏసీ విజ్ఞప్తి మేరకు అంబేద్కర్ చౌరస్తాలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు విగ్రహ డెవలప్‌మెంట్ జేఏసీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, గుండా థామస్, సంటి అంజిబాబు, గుడిసె మనోజ్ కుమార్, మూలే కిషోర్, పిట్టల సతీష్, గుర్రం అశోక్, బత్తుల కమలాకర్, సిరిగిరి శ్రీకాంత్, చర్ల బాలు, జింక శ్రీనివాస్, చర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థాయిని మరిచి చల్మెడను విమర్శిస్తే సహించేది లేదు

– బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు స్థాయిని మరిచి బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ చల్మెడ లక్ష్మినర్సింహ రావును విమర్శిస్తే సహించేది లేదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య హెచ్చరించారు. గురువారం కొనరావుపేట మండల కేంద్రంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వేములవాడ ఆలయంలో కోడెల విషయంలో జరిగిన అవినీతి బాగోతం గురించి మాట్లాడితే కాంగ్రెస్ నాయకులకు ఉలికెందుకని విమర్శించారు. కోడెలను కళేబాలకు తరలించిన విషయంలో స్థానిక ఎమ్మెల్యే, సిఎం రేవంత్ రెడ్డిలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. వెయ్యి కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకోవడం తప్ప అభివృద్ధి ఎక్కడా కానరావడం లేదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ఏడాది కాలం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ఏడాది కాలంగా చేసిందేమీ లేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్లతో మల్కాపేట రిజర్వాయర్ నిర్మించి ఒక టిఎంసి నీరు నింపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడిచిన మరో టిఎంసి కూడా నింపకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. మరోసారి స్థాయిని మరిచి చల్మెడను విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని, ఎమ్మెల్యేని విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ కనికరపు రాకేష్ హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ.... గత పదేళ్ళలో బిఆర్ఎస్ లీడర్లు చేయలేని అభివృద్ధిని మేము పది నెలల్లోనే చేసి చూపిస్తే చూడలేకపోతున్నారని, రాజకీయాలపై కనీస అవగాహన లేని వ్యక్తులు ఆది పై అనవసర ఆరోపణలు చేయడం సిగ్గు చేటని, విమర్శించే స్థాయి మీది కాదాన్న విషయం గుర్తుంచుకోండని తెలిపారు. ఎవరు అవునన్నా కాదన్నా వేములవాడ అభివృద్ధి ఆదితోనే సాధ్యం అని, గత పదేళ్లుగా ఎన్నడూ లేవని నోర్లు ఈ రోజు ఎందుకు లేస్తున్నట్లో...? తెలుపాలని అన్నారు. కేవలం మీ మనుగడ కొరకు మా నాయకులను విమర్శించడం సరికాదని, మీ కల్లబొల్లి మాటలు నియోజకవర్గ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్న విషయం గమనించండని, ముమ్మాటికి వేములవాడ గడ్డ కాంగ్రెస్ అడ్డానే... అని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

చందుర్తి డిసెంబర్ 19 ప్రభాతవార్త :



చాలీచాలని వేతనాలతో గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా గ్రామపంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు మల్యాల నర్సయ్య అన్నారు, జిల్లా కమిటీ పిలుపుమేరకు రెండవ రోజు చందుర్తి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం నిరసన వ్యక్తం చేస్తూ ఎంపీడీవో ప్రదీప్ కు వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలిందన్నారు, ఏడాది పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్మికుల సమస్యలను పరిష్కరించి పనికి తగ్గ వేతనాన్ని అందజేయాలన్నారు, అర్హత కలిగిన కారోబార్లను పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించాలన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

-జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్

చందుర్తి డిసెంబర్ 19 ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంధాలయ సమితి అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు, చందుర్తి గ్రంధాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు, చందుర్తి గ్రంథాలయానికి వెనుక భాగంలో ప్రహరీ గోడ లేకపోవడంతో గ్రంధాలయ ఆవరణం మందు బాబులకు అండగా మారిందని తెలియడంతో చైర్మన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి గ్రంధాలయానికి ప్రహరీ గోడ నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతో కృషి చేస్తామన్నారు, చందుర్తి గ్రంధాలయం పాఠకులకు దూరంగా ఉండడంతో ఆసక్తి చూపడం లేదనే స్థానిక నాయకులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు, కొద్దిరోజుల్లో రోడ్డుకి దగ్గర భవనంలోకి గ్రంధాలయాన్ని మరుస్తామన్నారు, గ్రంథాలయంలో పాఠకులకు సరిపడా అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచుతామన్నారు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ పాఠకులకు అందుబాటులో ఉండాలన్నారు, అనంతరం గ్రంథాలయ చైర్మన్ ను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ నాయకులు గోట్టే ప్రభాకర్,గసికంటి ప్రభాకర్, దారం చంద్రం, మ్యాకల గణేష్, గొర్రె నందు, పొంచే ట్టి తిరుపతి, శంకర్ గ్రంధాల సిబ్బంది శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి స్థాపనకు యేసు చూపిన మార్గంలో నడవాలి

**- ఐఎంఐ సెక్రటరీ అంకరి కుమార్**

**ముత్తారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త.**

శాంతి స్థాపనకు యేసు చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడవాలని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా (ఐఎంఐ) ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు. గురువారం ముత్తారం మండల కేంద్రంఓలని సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి కార్యల్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు బోధనలు పాటించడం ద్వారా ప్రతీ ఒక్కరూ దయ, ప్రేమ కలుగుతుందని, తద్వారా హింసకు పాల్పడకుండా శాంతి మార్గంలో పయనిస్తారని అన్నారు. అనంతరం సహపంక్తి భోజనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీయోను ప్రార్థన మందిరం స్థానిక పాస్టర్ కలువల శామ్యూల్, పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, అజ్మీరా దయరాజు, గద్దల రాజేష్, సంఘం పెద్దలు ఎంకే జోసెఫ్, మంథని ప్రసాద్, ఈర్ల సదానందం, గుమ్మడి



పెద్దయ్య, పారునంది కొమురయ్య, సుమంత్ రాజ్ తదితరులున్నారు

# మంథని వార్త



## ఆక్రమణకు గురవుతున్న భూమి రక్షించాలని వినతి

**ముత్తారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**



ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలో ఆక్రమణకు గురవుతున్న భూమిని అక్రమార్కుల నుంచి రక్షించాలని ముత్తారం తహశీల్దార్ పి.సుమన్‌కు బిఆర్ఎస్ నాయకులు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. సీతంపేట గ్రామంలో శ్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి వీటిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అప్పటి తహశీల్దార్ నద్దినాల భూమిని గుర్తించి హద్దుల కూడా వేశారని, వీటిని నిర్మాణం కూడా చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామానికి చెందిన కొంత మంది నద్ది నాలా భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వారి నుంచి కబ్జా కాకుండా చూడాలని వారు వినతి ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి జక్కుల ముత్తయ్య, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, మాజీ సర్పంచ్ నూనె కుమార్, నాయకులు కూరాకుల ఓదెలు, జక్కుల ఓదెలు, కన్నూరి ఓదెలు, మధూకర్, అలువోజు రవీందర్, గాదం శ్రీనివాస్‌తోపాటు సీతంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థినీల భద్రతకు సంబంధించిన సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి

**- మహిళలు వేధింపులకు గురైనట్లు అయితే షీ టీమ్ నెంబర్ 8712656425**

**-రాజన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :



మహిళల, విద్యార్థినీల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ జిల్లాలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను తరిమి కొట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారువిద్యార్థులను చైతన్య పరచాలనే ఉద్దేశంతో ముస్తాబద్ మండలంలో ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో విద్యార్థులకు మహిళ రక్షణ, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్ , పోక్సో , సైబర్ క్రైమ్స్, గంజాయి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని, మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లా వ్యాప్తంగా షిటీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినీలు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదన్నారు. మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని, మైనర్ బాలికల పై ఎవరైనా అఘాయిత్యాలు చేస్తే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యార్థినులు మీ సమస్యలపై నేరుగా మీ పరిధిలోని పోలీస్ అక్కకు పిర్యాదు చేయండి...విద్యార్థినులు భద్రతయే లక్ష్యంగా జిల్లాలో అన్ని మండలాల్లో పోలీస్ అక్క పేరుతో ఒక మహిళ కానిస్టేబుల్ ఎంపిక చేయడం జరిగిందని, ఈ పోలీస్ అక్క ఆయా మండలలో ఉన్న కళాశాలలు, పాఠశాలలతో కలుపుకొని ఒక వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేస్తు విద్యార్థినులు మీ సమస్యలపై పిర్యాదు అందగానే వెంటనే స్పందిస్తు అండగా నిలుస్తూ వారిలో ఆత్మవిశ్వాసం కలిగిస్తుందన్నారు. అంతే కాక జిల్లా షే టీం తో కలసి కళాశాలలు, పాఠశాలలతో మహిళ చట్టాలు, పొక్సో యాక్ట్, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ గంజాయిని తరిమి కొట్టాలి...గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి పోలీస్ శాఖ విన్నూత కార్యక్రమాలు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్ జాగిలాలు, గంజాయి కిట్ల సహాయంతో విస్తృతంగా తనిఖీలు చేపట్టి ఈ సంవత్సరం 93 కేసులలో 211 మందిని అరెస్ట్ చేసి 41 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని గంజాయి పై ఉక్కుపాదం మోపడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాలలో, కలశాలలో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి మాధకద్రవ్యాలు, గంజాయి పై అవగాహన కల్పించడం జరిగిందని అందులో భాగంగా ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ గంజాయిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. విద్యార్థిని విద్యార్థుల సోషల్ మీడియా(ఫేసుబుక్, ఇంస్టాగ్రామ్)కు దూరంగా ఉండాలని, ప్రస్తుతం మహిళలపై వేధింపులు అఘాయిత్యాలు, సోషల్ మీడియా వేధింపులు ఆన్లైన్ వేధింపులు సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ ఫ్రాడ్స్ ఎక్కువగా జరుగుతున్నాయని ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని, మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్ నంబర్ 87126 56425 సమాచారం ఇవ్వగలరని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ మొగిలి, ఎస్.ఐ గణేష్ , షీ టీం ఏ. ఎస్.ఐ ప్రమీల, షీ టీం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో వైభవంగా పడిపూజ

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం అయ్యప్పభక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయంలోని స్వామివారి సన్నిధిలో పాత సంతు శివాణి ఆధ్వర ్యంలో ఏర్పాటు పడిపూజ కార ్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో భక్తులునిర్వహించారు. 18మెట ్లను ప్రత్యేకంగా వివిధ రకాల పండ్లు, పూలతో అందంగా అలంకరించి పూజ నిర్వహించారు. గురుస్వామి దేవాలయం కమిటీ అధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైభవంగా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈ అయ్యప్ప పడిపూజ తో దేవాలయం ప్రాంగణమంతా అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగింది. ఈ పడిపూజ కార ్యక్రమానికి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు మాతృమూర్తి జయమ్మతో పాటు మంథని పట్టణంలోని అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు. అనంతరం పాత సంతు శివాణి ఆద్వర ్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శ్రీలక్ష్మినారాయణస్వామి దేవాలయం పూజారిపై విచారణ

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని శ్రీలక్ష్మినారాయణ స్వామి దేవాలయం పూజారి ప్రసాద్‌పైన పలు ఆరోపణలపైన గురువారం దేవాలయం కార్యనిర్వాహణ అధికారి శంకర్ భక్తుల మధ్య దేవాలయంలో విచారణ జరిపారు. మంథని పట్టణానికి చెందిన కాళేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ మోహన్‌శర్మ ఇచ్చిప ఫిర్యాదు మేరకు ఇవో విచారణ నిర్వహించారు. ఈ సందర్బంగా భక్తులు వారికి పూజారి ద్వార కలుగుతున్న ఇబ్బందులను అదేవిధంగా దేవాలయం నియమనిబంధలను పూజారి విస్మరిస్తున్నాడని భక్తులను అవమాన పరిచే విధంగా వ్యవహరిస్తున్నాడని పలువురు విచారణ అధికారికి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా పూజారిని విచారించిన ఈవో నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులు పంపిస్తానని తెలిపారు. ఈ విచారణలో భక్తులతో పాటు పట్టణంలోని పలువురు పాల్గొన్నారు.

## జిటల్ మాస్టర్ ప్లాన్ డ్రోన్ సర్వే ప్రారంభించిన కలెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ డిజిటల్ మాస్టర్ ప్లాన్ డ్రోన్ సర్వేను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ గురువారం బతుకమ్మ ఘాట్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 2.0 స్కిం కింద సర్వే అఫ్ ఇండియాచే తయారు చేయబడుతున్న నూతన మాస్టర్ ప్లాన్ ల కొరకు సిరిసిల్ల పట్టణము ఎంపిక అయినందున, సిరిసిల్ల పట్టణ సమగ్రాభివృద్ధి కొరకు సర్వే అఫ్ ఇండియాచే సిరిసిల్ల పట్టణ నూతన మాస్టర్ ప్లాన్ తయారీకై డిజిటల్ డ్రోన్ సర్వే ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ డిజిటల్ డ్రోన్ సర్వేలో బాగంగా సర్వే అఫ్ ఇండియా సిబ్బందిచే విలీన గ్రామా పంచాయతీలు, సిరిసిల్ల పట్టణంలోని గుర్తించబడిన వివిధ లొకేషన్ పాయింట్ల నుండి డిజిటల్ డ్రోన్ సర్వే జరుపబడును. కావున పట్టణ సమగ్రాభివృద్ధి కొరకు చేపట్టే ఈ డిజిటల్ డ్రోన్ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లావణ్య, టిపిఎస్ అన్సారి, వార్డ్ కౌన్సిలర్ దేవదాస్, కౌన్సిలర్లు అరుణ, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

## టిబి రహిత సమాజమే లక్ష్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

టిబి రహిత సమాజమే లక్ష్యమని వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గురువారము గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామపంచాయతీ ఆవరణలో క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిక్షయ్ సివిర్ లో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి టిబి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీబీ రహిత సమాజము నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. దాదాపు 112 మందికి టిబి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో 70 మంది టీబీ శాంపిల్స్, 91 మందికి ఎక్స్ రే లు తీసినట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ పోషకాహారం తో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. రె ఈ కార్యక్రమంలో డాక్టర్ అభినయ్, సి హెచ్ ఓ రమేష్, సూపర్వైజర్లు అమరావతి, సీత మహాలక్ష్మి, రాజమణి ,నాగరాజు, మహిపాల్, ఏఎన్ఎంలు జ్యోతి, ప్రమీల, విజయ, రాణి, రాజేశ్వరి, భారతి , ఆశకార్యకర్తలు స్వప్న, భారతి, అరుణ, రాణి , వైద్య సిబ్బంది సతీష్, డోలి శంకర్, గడ్డం

## పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ

ధర్మారం ప్రభాతవార్త :



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం లో ఈరోజు లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి, ఆధ్వర్యంలో ధర్మారం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య మహిళా కార్మికులు15 మంది కి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. శీతాకాలం దృష్ట్యా ఉదయం పూటే పారిశుద్ధ్య సేవలో నిమగ్నమయ్యే మహిళ పారిశుద్ధ్య కార్మికులను దృష్టిలో ఉంచుకొని అందించడం జరిగిందని. అధ్యక్షులు రవీందర్ శెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ తన్నీరు రాజేందర్, జోన్ చైర్మన్ డాక్టర్ కామణి శ్రీనివాస్, డిస్టిక్ చీఫ్ కోఆర్డినేటర్ సామ ఎల్లారెడ్డి, ట్రెజరర్ కట్ట రమేష్, వైస్ ప్రెసిడెంట్ తిప్ప మల్లేశం, లయన్స్ క్లబ్ సభ్యులు ఈగం ప్రసాద్, ఉప్పలంచ దయ నందు, అక్కినపల్లి చంద్రయ్య, భద్ర మహిపాల్, కొత్త మనోహర్ పాల్గొన్నారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



ఎస్సి వర్గీకరణ ను వ్యతిరేకిస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాల మహానాడు నాయకులను గొల్లపల్లి పోలీసులు గురువారం మబ్బుల ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ అమలు చేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందని అట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా వర్గీకరణ జరిగే వరకు మా పోరాటం ఆపేది లేదన్నారు ఇలాంటి అరెస్టులకు తాము భయపడేది లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా విభజన చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో జగిత్యాల జిల్లా జెఏసి నాయకులు నల్ల శ్యామ్, మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, జిల్లా అధ్యక్షులు సురమల్ల సతీష్ , ఉపాధ్యక్షులు గొర్రె జాకాబ్, మండల అధ్యక్షులు పొనగంటి రత్నం, ప్రధాన కార్యదర్శి బొల్లం రమేష్, మాజీ అధ్యక్షులు మ్యాదరి రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భోజనపు శ్రీనివాస్ అన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

ధర్మారం ప్రభాతవార్త :

పెద్దపెల్లి జిల్లా, ధర్మారం మండల కేంద్రంలో పరికిపండ్ల నరహరి ఐఏఎస్ నిర్మించిన ఆలయ ఫౌండేషన్ ఉచిత కంటి ఆసుపత్రి ద్వారా శంకర ఐ హాస్పిటల్ ఇన్చార్జ్ పరికిపండ్ల రామ్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం స్థానిక సాధన జూనియర్ కళాశాలలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఈరోజు శిబిరం ద్వారా 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించాము. ఇందులో నుండి దాదాపు 150 మందికి కంటి సమస్యలు ఉన్న రోగులను హైదరాబాద్ నర్సింగి లోని శంకర్ ఐ విజన్ సెంటర్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, డిప్యూటీ సీఈవో కీర్తి నాగర్జున, హాస్పిటల్ ఇంచార్జ్ పరికిపండ్ల రామ్, ధర్మారం ఇంచార్జ్ మామిడిశెట్టి శ్రీనివాస్, వెల్గటూర్ ఇంచార్జ్ గోపతి జనార్ధన్, మంచిర్యాల్ ఇంచార్జ్ ముంగల మహేష్, సీనియర్ వాలంటీర్లు తిరుపతి, మహేష్ పటేల్, సాయవేని సతీష్, బొమ్మెన రమేష్, చంద్రశేఖర్, కన్నం వెంకటేష్, కన్నం పవన్, సంఘ వెంకటగిరి, సాధన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గాజనవేణి కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఉష్కమల్ల నారాయణ, హాస్పిటల్ డాక్టర్ల బృందం, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత సంఘ నాయకులు నిరసన

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గురువారం దళిత సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచినందుకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి హోదాలో ఉండి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని వ్యంగ్యంగా, అవమానకరంగా మాట్లాడి అవమానపరిచిన కేంద్ర మంత్రిని అమిత్ షాను మంత్రి మండలి నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు బత్తుల ప్రదీప్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పొనగంటి రాజయ్య, నాయకులు ఆత్మకూరు చందు, మంద అంజయ్య, మోదుంపల్లి అంజయ్య, ఇస్లావత్ రవి నాయక్, నల్లాల చందు, అరికట్ల సంజీవ్, గుడివందుల లక్ష్మణ్, సిగిరి రాజకుమార్, బొమ్మెన స్వామి, తడగొండ రాజు, దీకొండ మహేందర్, బొమ్మెన రాజరత్నం, ఆరెల్లి స్వామి, బొమ్మన దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు యువత కృషి చెయ్యాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

లక్ష్య సాధన కోసం ప్రతి యువకుడు కృషి చెయ్యాలని బి అర్ ఎస్ నాయకులు కొక్కు ఆంజి అన్నారు. ఇటీవల విడుదలైన గ్రూప్ 4 ఫలితాలలో ఉద్యోగం సాధించి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికయిన గొల్లపల్లి మండలం అగ్గిమళ్ళ గ్రామానికి చెందిన తోకల మహేష్ ను కొక్కు అంజి ఆద్వర్యం లో యువకులు, గ్రామస్తులు పుష్ప గుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లితండ్రుల ఆశయాలకు అనుగుణంగా యువత లక్ష్యంతో చదువుకుని ముందుకు వెళ్ళాలన్నారు మహేష్ ను స్పూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి లక్ష్యం సాధించాలన్నారు కార్యక్రమం లో కొక్కూ గంగాధర్, కొలగని నాగరాజు, కత్తి నరేష్ , కొక్కు హరీష్, ముగల లవన్, ఎన్గుమాట్ల రవి, కోక్కు సురేష్, నాయీం, కొలగాని పెద్ద రవి ,కొలగానీ చిన్న రవి, సట్ట చంద్రయ్య, జోగు ఆనంద్ ,గొలి సాగర్ ,తడవెని తిరుపతి, జోగు లక్షమన్, దుంపేటి ప్రతాప్, ఎన్గుమట్ల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థిని

గొల్లపెల్లి, ప్రభాతవార్త :



జిల్లాస్థాయి సైన్స్ పోటీలు బుదవారం జగిత్యాల లో నిర్వహించగా గొల్లపల్లి మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని ఏ వర్షిని జిల్లా స్థాయి ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుంకరి రవి అభినందించారు ఈనెల 28వ తేదీన హైదరాబాద్లో నిర్వహించే పోటీలలో వర్షిని పాల్గొననున్నట్లు తెలిపారు అభినందించిన వారిలో ఉపాద్యాయులు ఉన్నారు

## జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ

ఎండపల్లి ,ప్రభాతవార్త:



మండలంలోని, గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జగిత్యాల జిల్లా విద్యాధికారి కె రాము ఆకస్మికంగా సందర్శించారు. 10వ తరగతి విద్యార్థుల, ప్రత్యేక తరగతుల్ని పరిశీలించి, ప్రగతిని విశ్లేషించారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు పదవ తరగతి విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని పలు సూచనలు అందించారు. విద్యార్థులకు చక్కగా చదివి 10 జీపీఏ సాధించాలని సూచించారు. వీరి వెంట మండల విద్యాధికారి , ప్రధానోపాధ్యాయులు జి. రామచంద్రం, సెక్టోరియల్ అధికారి రాజేష్, ఉపాధ్యాయులు మునీందర్, శనిగరపు రవి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, ప్రసన్న, దీపిక, రమేష్ ,సరస్వతి, జ్యోతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాలను కూడా జిల్లా విద్యాధికారి ,విద్యార్థుల ప్రగతిని పరిశీలించి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు

## మాల మహానాడు నాయకులు ముందస్తు అరెస్ట్

పెగడపల్లి, ప్రభాతవార్త:

అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న మాల సంఘం నాయకులను పెగడపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. హలో మాల చలో అసెంబ్లీ ముట్టడికి మాల మహానాడు నాయకులు పిలుపునివ్వడంతో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాల నాయకులను గురువారం ముందస్తు అరెస్టు చేసి పెగడపల్లి ఎస్సై రవి కిరణ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర నాయకులు బత్తుల ప్రదీప్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు పొనగంటి రాజయ్య, మండల అధ్యక్షులు కామాద్రి అరుణ్, నాయకులు భూ పెల్లి ఏసురత్నం, సిగిరి రాజకుమార్ తదితరులు ఉన్నారు.



## స్త్రీ వైద్య నిపుణుల అసోసియేషన్ అధ్యక్షురాలిగా డాక్టర్ స్వేతి అనూప్

కోరుట్ల, ప్రభాతవార్త :



స్త్రీల వైద్య నిపుణుల అసోసియేషన్ కోరుట్ల, మెట్పల్లి నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోరుట్లలో జరిగిన గైనకాలజిస్ట్ ల సమావేశంలో కోరుట్ల మెట్పల్లి అబ్ స్టేటిషియన్, గైనకాలజిస్ట్ సొసైటి ఆఫ్ ఇండియా అధ్యక్షురాలిగా డా. స్వేతి అనూప్, ఉపాధ్యక్షులుగా డా. అను రాధ వేణుగోపాల్, డా. బోగ శ్రీలత, కార్యదర్శిగా డా. హెప్సిబా జేకబ్, సహాయ కార్యదర్శిగా డా. మానస, డా. రాజ్యలక్ష్మి, కోశాధికారిగా డా. జ్యోత్స్న రమేష్, ఉపకోశాధికారిగా డా. శృతి అన్వేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన స్వేతి అనూప్ మాట్లాడుతూ కార్యవర్గాన్ని ఏకగ్రీవముగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపారు. మహిళా వైద్యుల సమస్యలను ఐక్యంగా పరిష్కరించుకుంటామన్నారు. స్త్రీల వ్యాదులు, సమస్యలు, సురక్షత పట్ల ప్రత్యేక కృషి చేస్తామని తెలిపారు.

## పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న విద్యార్థులకు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పరామ ర్శ

కోరుట్ల, ప్రభాతవార్త :



మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మెట్ పల్లి పట్టణానికి చెందిన విద్యార్థి అఖిల్ మరియు సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన 8వ తరగతి చదువుతున్న విద్యార్థి యశ్విథ్ లు పాము కాటుకు గురి కాగా కోరుట్ల పట్టణంలోని న్యూ లైఫ్, కేశవ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న విద్యార్థులను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. సంవత్సర ప్రజా పాలన అని సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు సంవత్సరం పూర్తవుతున్న విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైన విద్యాశాఖకు మంత్రిని కేటాయించి గురుకుల పాఠశాలలపై ద్రుష్టి పెట్టాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అరెస్ట్... కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గారి అరెస్ట్ కోరుట్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు. పెద్దాపూర్ గురుకుల పాఠశాల సందర్శన కార్యక్రమానికి వెళ్తున్న వారిని పోలీసులు అరెస్టు చేశారు.

## బేటి బచావో, బేటీ పడావో పథకం అవగాహన సదస్సు

ఎండపల్లి ప్రభాతవార్త:

మండలంలో ,జిల్లా మహిళా సాధికారత ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో పథకం లో భాగంగా, ఎండపల్లిలో వివో వరలక్ష్మి సమైక్య సంఘం సమావేశానికి హాజరై బేటి బచావో బేటి పదావో పథకం గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అనంతరం మండల తహసీల్దార్ ను కలిసి పోష్ అక్ట్ ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేదింపుల చట్టం 2013 కి సంబంచిన పోస్టర్ ,చట్టం గురించి ,తెలియజేయడం జరిగింది, అలాగే గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బేటి బచావో బేటి పడవో ఆక్షన్ ప్లాన్ లో బాగంగా మహిళా సాధికారత గురించి, భేటీ బచావో బేటి పడావో పథకం గురించి, ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ ల గురించి, మొబైల్ మరియు సోషల్ మీడియా దుష్ప్రభావం గురించి, బాల్యవివాహాల నిషేధ చట్టం మరియు మహిళ రక్షణ చట్టాల గురించి వివరించడం జరిగింది, హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి కూడా వివరించడం జరిగింది, సఖి సేవలు, అంగన్వాడి సేవలు, తదితర అంశాలపై వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వరలక్ష్మి సమైక్య సంఘం వివో మమత , మండల విద్యాధికారి, తహశీల్దార్ రవికాంత్, మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు రామచంద్రం ,ఉపాద్యాయ బృందం ,జిల్లా మహిళా సాదికారిత సభ్యులు గౌతమి , స్వప్న, హేమశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 1న విడుదల.. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

- ఒడితల ప్రణవ్



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రైతాంగం ఈ వేసంగి సీజన్‌లో రబీ పంటకు గాను, వరి సాగు చేసేందుకు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎస్సారెస్పి సాగునీటి విడుదల కోసం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్దిష్టమైన ప్రణాళికలు ఎస్సారెస్పి అధికారులతో చర్చించి, నీటి విడుదల తేదిలను తయారు చేసిందని, ఏ ఒక్క రైతు ఆందోళన చెందవల్సిన అవసరం లేదని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ గురువారం వెల్లడించారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని శంకరపట్నం, సైదాపూర్, హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో ఎస్సారెస్పి నీటిని కాకతీయ కెనాల్ ద్వారా పంటలకు అందించడం జరిగిందని ప్రణవ్ రైతులకు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని, రైతులను అన్ని విధాల ఆదుకోవడానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. రైతులు సాగునీటి కోసం ఆందోళన పడవద్దని, ఇప్పటికి వ్యవసాయ బావులు, చెరువులు, కుంటలలో సమృద్ధిగా నీరు ఉందని, ఆ నీటితో నారుమళ్ల పోసుకుని, కాల్వ నీరు వచ్చేలోపు నారు వేపుగా పెరుగుతుందని, జనవరి 1న కాల్వ నీరు విడుదల చేసి, ఏప్రిల్ 30వ తేది వరకు నాలుగు మాసాల పాటు రైతుల పంటలను దృష్టిలో పెట్టుకుని, రానున్న వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని, పశుపక్షాదులతో పాటు వరంగల్ ప్రాంత పట్టణ వాసులకు తాగునీరు అందించేందుకు ఎస్సారెస్పి అధికారులు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సాగునీటి విడుదల కోసం, అధికారులతో ఇప్పటికే తాను మాట్లాడడం జరిగిందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు నిరాటకంగా సాగునీరు అందిస్తామని వారు అభయం ఇచ్చినట్లు ఒడితల ప్రణవ్ పేర్కొన్నారు. హుజురాబాద్ డివిజన్‌లోని రైతాంగం ఈ రబీ సీజన్‌లో వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు సన్న, దొడ్డు రకాలను మీకు అనుకూలంగా ఉండే విధంగా ఎంపిక చేసుకుని, వరి నాట్లు వేసుకోవాలని, సాగునీటి కోసం ఎలాంటి ఆందోళన అవసరం లేదని, రబీ సీజన్ పంట ఎక్కడ గుంట ఎండిపోకుండా చూసుకునే బాధ్యత రైతాంగం కోసం తన భుజాలపై వేసుకుంటున్నానని, రైతులు నిబ్బరంగా వేసంగి పంటలు సాగు చేసుకోవచ్చని ఒడితల ప్రణవ్ రైతులకు పూర్తి స్థాయిలో భరోసా ఇచ్చారు.

# ఉపాధ్యాయులు ప్రాథమిక విద్య పటిష్టం చేసేందుకు కృషి చేయాలి





- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ప్రాథమిక విద్య బలోపేతంపై రివ్యూ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్య బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రాథమిక విద్యను జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయులంతా కలిసి కృషి చేయాలని, విద్యార్థులలో పఠనం, గణిత సామర్థ్యాలు పెంచాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో బోధనా విధానంలో ఉన్న లోపాలను సవరించుకొని మీ పాఠశాలలోని 80శాతం పిల్లలలో పఠన, గణిత సామర్థ్యాలు పెంచినట్లయితే జిల్లా స్థాయిలో పాఠశాల ఉపాధ్యాయులకు ప్రోత్సాహక సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది. విద్యార్థులలో సామర్థ్యాలను పెంచుటకై మధ్యాహ్నం షెడ్యూల్‌లో ఏడు, ఎనిమిది పీరియడ్స్‌ను రిమీడియట్ బోధనను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలి





- విసిబుల్ పోలీసింగ్ ఉండాలి - రామగుండం సిపి ఎం.శ్రీనివాస్

- రామగుండం సర్కిల్, రామగుండం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిపి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పోలీస్ సిబ్బందికి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం సర్కిల్ ఆఫీస్, రామగుండం పోలీస్ స్టేషన్‌ను సిపి ఎం.శ్రీనివాస్ గురువారం తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్ అధికారులు మొక్క అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ కమిషనర్ డిసిపి, ఏసిపిలతో కలిసి పోలీస్ స్టేషన్‌ఆవరణలో మొక్కలు నాటారు. అరంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పని తీరును, రికార్డ్స్ పరిశీలించడంతోపాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేసన్‌లో ఉన్న సిడి ఫైల్స్‌ను, పెండింగ్ ట్రాయల్‌లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసులలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు సిపి సబ్ ఇన్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్‌లో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, ఫిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి, మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని, విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డిసిపి చేతన, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, అంతర్గాం ఎస్ఐ వెంకట్ ఉన్నారు.



# ముఖ్యమంత్రిని కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దపల్లి నియోజక వర్గంకు సంబంధించి ఇటీవల విడుదల చేసిన జీవోలకు త్వరలో పనులు ప్రారంభించడానికి పూర్తి సహకారాలు అందించాలని, అదేవిధంగా నియోజక వర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేసి, పెద్దపల్లిపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కోరారు.

# సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకాలు

కలెక్టర్ బి.సత్యప్రసాద్



**జగిత్యాలటౌన్ ప్రభాత వార్త డిసెంబరు 18:** సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. కలెక్టర్ ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 డైరీలను, వృద్ధుల సంరక్షణ చట్టం పిలుపు మాస పత్రికలను కలెక్టర్ సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ అయిన తల్లిదండ్రులను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్లలో ఆర్డీవోలు వయోధికుల కేసుల సత్వర పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారని తమ అసోసియేషన్ తరపున కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి, ఎం.డి. యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, ఎం.డి.జబ్బార్, ఎం.డి.ఇక్బాల్, దిండిగాల విఠల్ పాల్గొన్నారు.

# నిండు పార్లమెంట్‌లో.. అంబేద్కర్‌పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గర్జించిన దళిత సంఘాలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** దేశ రాజధానిలో నిండు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌ను అవహేళన చేస్తూ.. అవమానపరుస్తూ, భారత రాజ్యాంగాన్ని అవమానపర్చినందుకు ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ, గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ వ్యాప్తంగా ఒక్కసారిగా దళిత సంఘాలు దండుకట్టి గర్జించారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణ అంబేద్కర్ చౌక్ వద్ద, వందలాది మంది దళిత సంఘాల నేతలు అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా నినాదాలు చేస్తూ, ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ, గంట పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. ఈ సందర్భంగా దళిత కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు ఎర్ర రవీందర్, సొల్లు బాబు, లంకదాసరి లావణ్యలు మాట్లాడుతూ తక్షణమే కేంద్ర మంత్రి అమిత్ షాను తక్షణమే భర్తరఫ్ చేయాలని, బేషరతుగా ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేసారు. ఇది ఇలా ఉండగా, హుజురాబాద్ నియోజకంవర్గ అంబేద్కర్ సంఘాల ఇంచార్జి రాచపల్లి సాగర్ ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో, దేశ పౌరులకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలని, మంత్రి వర్గం నుండి ఆయనను భర్తరఫ్ చేయాలని సాగర్ డిమాండ్ చేసారు. కేంద్ర సర్కారులో ఒక బాధ్యత గల పదవిలో ఉండి, అంబేద్కర్‌పై అనుచిత మాటలు మాట్లాడిన వ్యక్తిని దేశ ప్రజలు క్షమించరని, భారతీయ జనతా పార్టీకి అంబేద్కర్‌పై ఉన్న కుట్ర బట్టబయలైందని సాగర్ విరుచుకుపడ్డారు. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపశిల్పి కాకుండా దేశ సమనత్వ స్ఫూర్తికి ప్రతీక అని సాగర్ అన్నారు. అంబేద్కర్‌పై చులకనగా మాట్లాడిన అమిత్‌షా అగ్ర కుల దురాంకారాన్ని ప్రదర్శించాడని, ఆ మాటలతో సబ్బండ వర్గాల ప్రజలను అవమానించారని సాగర్ దుయ్యబట్టారు. ఆయనను తక్షణమే మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేసి, దెబ్బ తిన్న భారత ప్రజల మనోభావాలను కుదుటపర్చాలని, ఇది మానవ సమానత్వానికి రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా ఉందని, రాచపల్లి సాగర్ అమిత్ షా వ్యాఖ్యలను పూర్తి స్థాయిలో తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు, బిసి సంఘాల నేతలు కొలిపాక శంకర్, మిడిదొడ్డి రాజు, ఎర్ర రమేష్, మోరె సతీష్, ఇల్లందుల సమ్మయ్య, సందెల వెంకటేశ్వర్లు, దాట్ల ప్రభాకర్, తిప్పారపు భువనచందర్, సందీప్, చిట్యాల రేవంత్, యండి అఫ్సర్, బి రాజయ్య, వేల్పుల రత్నం, సదానందంలతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

